జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 275 విశాఖపట్నం సోమవారం 20 జూన్ 2022 8 పేజీలు వెల : 5.00

# జనసేనాని రైతు భరోసా యాత్ర..

## కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ప్రకాశం జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం ప్రకాశం జిల్లా పర్యటనకు వెళ్తున్నారు. కాగా దారిలో బాపట్ల జిల్లాలో కాసేపు ఆగారు. కౌలు రైతు భరోసా యాత్ర కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు బయలుదేరిన పవన్ కళ్యాణ్‌కు గుంటూరు శివారు ఏటుకూరు వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. వేలాది మంది జనసైనికులు పవన్ కళ్యాణ్ పై పూల వర్షం కురిపించారు.ప్రకాశం జిల్లాలో పర్యటనకు వెళ్తున్న పవన్ కళ్యాణ్ కు దారిలో ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇక.. గజమాలతో పవన్ ను సత్కరించారు. తనకు ఘనస్వాగతం పలికిన మీ అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ అన్నారు. ఈ సందర్భంగా చాలామంది లోకల్ ఇష్యూస్ మీద పవన్ కళ్యాణ్ కి వినతిపత్రాలు అందజేశారు.మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం, యువత, ఆడపడుచుల అభ్యున్నతి కోసం రాజకీయాల్లోకి వచ్చినట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. తన జీవితం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అంకితమని పేర్కొన్నారు. బావట్ల జిల్లా పర్చూరులో కౌలు రైతు భరోసా యాత్రలో ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం చేశారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి జనసేనాని పవన్ కళ్యాణ్ లక్ష రూపాయిల చొప్పున సాయం అందించారు.

# అగ్నిపథ్‌పై... వెనక్కి తగ్గేదిలేదు..

## డీఎంఏ అడిషన్ సెక్రటరీ అనిల్‌పురి




న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ స్కీమ్‌పై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్రివిధ దళాల అధిపతులు అగ్నిపథ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా డీఎంఏ అడిషన్ సెక్రటరీ అనిల్‌పురి మాట్లాడుతూ.. “అగ్నిపథ్‌పై రెండేళ్లుగా అధ్యయం చేశాము. అగ్నిపథ్‌పై త్రివిధ దళాధిపతులు సమగ్ర అధ్యయనం చేశారు. 1989 నుంచి అగ్నిపథ్ పెండింగ్‌లో ఉంది. నగటు వయసున్నును తగ్గించేందుకు సంస్కరణలు తీసుకువచ్చాము. సైన్యాన్ని యువకులతో నింపాలన్నదే లక్ష్యం. ఆర్మీలోకి వచ్చి వెళ్లేందుకు చాలా అవకాశాలు కల్పించాము.మా కంటే ఇప్పుడున్న యువత చాలా శక్తివంతమైనది. సెల్‌ఫోన్లు, డ్రోన్లతో యువత అద్భుతాలు చేస్తున్నారు. రానున్న కాలంలో టెక్నాలజీదే ప్రముఖ పాత్ర. నేటి యువతకు టెక్నాలజీపై మంచి పట్టుంది. ఈసారి ఎక్కువ మందిని నియమించాలని భావించాము. అగ్నివీర్‌లు సైన?్యంలో కొనసాగే వీలుంది. ‘అగ్నివీర్స్’ దేశ సేవలో తన జీవితాన్ని త్యాగం చేస్తే కోటి రూపాయల వరిహారం అందుతుంది.ప్రస్తుతం 46వేల మంది అగ్నివీర్‌ల నియామకం చేపడుతున్నాము. వచ్చే నాలుగైదు ఏళ్లలో రిక్రూట్?మెంట్ సంఖ్య 50వేల నుంచి 60వేల వరకు ఉంటుంది. దీన్ని క్రమంగా 90 వేల నుంచి లక్ష వరకు పెంచుతాం. భవిష్యత్తులో ఈ సంఖ్య 1.25 లక్షలకు చేరుతుంది. అగ్నివీర్‌లకు వివిధ మంత్రిత్వ శాఖలు ప్రత్యేక రిజర్వేషన్లను కల్పించాయి. ఆందోళనలకు ముందే ఈ నిర్ణ?యం తీసుకున్నాము. ఈ నెల ఎయిర్‌ఫోర్స్‌లో 24 నుంచి తొలి బ్యాచ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. జూలై 24 వరకూ రిజిస్ట్రేషన్ల (మిగతా 2లో..)

# ఏపీలో హై అలర్ట్..

## పోలీసు వలయంలో రైల్వేస్టేషన్లు..



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్రంలో హై అలర్ట్ కొనసాగుతోంది.. శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నప్పటికీ ఎక్కడా కూడా అసాంఘిక శక్తులు విరుచుకుపడకుండా నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుతోంది. అగ్నివథ్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా దేశంలో గత రెండురోజులుగా ఆందోళన కొనసాగుతున్న విషయం తెలిసిందే. సుమారు దేశంలోని ఏడు రాష్ట్రాల్లో ఈ తరహా పరిస్థితి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణా రాష్ట్రంలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం జరిగిన విధ్వంసం, హింస, కాల్పులు తదితర ఘటనల ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఎట్టి పరిస్థితుల్లో పడకూడదని ప్రభుత్వం యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎప్పటికప్పుడు పరిస్థితులపై ప్రభుత్వం సమీక్షిస్తున్నట్లు ఆయా వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజా పరిస్థితుల పై డీజీపీ, ఇతర ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం తెలుసుకుంటూ తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఎస్పీలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ బందోబస్తుపై సమీక్షిస్తున్నారు. అదేవిధంగా ప్రధానంగా రాష్ట్రంలోని ముఖ్యమైన రైల్వేస్టేషన్లను (మిగతా 6లో..)

## శాంతియుతంగా నిరసనలు తెలపండి.. : ప్రియాంక గాంధీ




న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగులు తమ నిరసనలు ఆపవద్దని, కానీ శాంతియుతంగా కొనసాగించి, ప్రభుత్వాన్ని కూల్చాలని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. అగ్నిపథ్ పథకం సైన్యాన్ని అంతం చేస్తుందని ఆరోపించారు.ఈ స్కీమ్ దేశయువతను చంపేస్తుంది. సైన్యాన్ని అంతం చేస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం చూడండి. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, అహింసాయుత పద్ధతుల్లో ప్రభుత్వాన్ని పడగొట్టండి. మీ లక్ష్యం దేశానికి నిజమైన ప్రభుత్వాన్ని తీసుకురావాలి. దేశ ఆస్తులను పరిరక్షించండి. నిరసనలు శాంతియుతంగా చేయాలని, ఆపొద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మీ హక్కు, ఇది మీ దేశం, మీ దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత మీకు ఉంది. ప్రతి కాంగ్రెస్ నేత, కార్యకర్త మీతో ఉంటారు” అని ఓ వీడియో సందేశంలో ప్రియాంక అన్నారు.

## అయ్యన్నపాత్రుడి ఇంటి గోడ కూల్చివేసిన ఏపీ ఇరిగేషన్ శాఖ



నర్సీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: ఎట్టకేలకు టిడిపి సీనియర్ నేత అయ్యన్నపాత్రుడి ఇంటి గోడను కూల్చేశారు ఏపీ ఇరిగేషన్ శాఖ. అయ్యన్న పాత్రుడి వ్యవహారం పై ఏపీ ఇరిగేషన్ శాఖ వివరణ ఇచ్చింది. రావణాపల్లి రిజర్వాయర్ బ్రాంచ్ ఛానెల్ నీలంపేట ఛానెల్ లో నర్సీపట్నం పట్టణ పరిధిలోని శివపురం దగ్గర నీలంపేట ఛానెల్ కు గోడలు కట్టింది ఇరిగేషన్ శాఖ. సరిగ్గా ఈ గోడ కట్టిన చోటే మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఇంటి నిర్మాణం చేశారు. ఇరిగేషన్ శాఖ గోడల పైనే బేస్ మెంట్ నిర్మించారు అయ్యన్న పాత్రుడు. ఛానెల్ ఒడ్డున నదిలోకి పది అడుగుల వరకు ఆక్రమించారని తేల్చారు ఇరిగేషన్ శాఖ అధికారులు.

## ఇది ముమ్మాటికీ వైసీపీ కక్ష సాధింపే: చంద్రబాబు



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి ఇంటిగోడ కూల్చివేత ముమ్మాటికీ వైసీపీ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టీడీపీలో బలమైన బీసీ నేతలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టులు, దాడులకు జగన్ పాల్పడుతున్నారని తెలిపారు. చోడవరం మినీమహానాడు వేదికగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాడనే అక్కసుతోనే అయ్యన్నపాత్రుడి ఇంటిపై చీకటి దాడులు చేయించాడని ఆరోపించారు. అయ్యన్న అడిగిన ప్రశ్నల్లో ఏ ఒక్కదానికైనా సమాధానం ఇవ్వలేని, దమ్ములేని జగన్ కూల్చివేతకి పాల్పడ్డాడని విమర్శించారు.

# అసోంని ముంచెత్తిన వరదలు..



గువాహటి,ప్రజాపాలన ప్రతినిధి: అసోంను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు నీటమునిగాయి. శనివారం కురిసిన వర్షాలతో వరదలు ఉగ్రరూపం దాల్చాయి. దీంతో 8 మంది మృతిచెందారు. మొత్తం మృతుల సంఖ్య 25కు చేరింది. హెూజాయ్, బజాలి, కర్బీ అంగ్‌లాండ్ వెస్ట్, కాక్రఝర్, తముల్పూర్ జిల్లాలో వరదల తీవ్రత అధికంగా ఉంది. వరదల ధాటికి హెూజాయ్ జిల్లాలో నలుగురు గల్లంతయ్యారు. మొత్తంగా రాష్ట్రంలో ఈ ఏడాది వరదలు, కొండచరలియలు విరిగిపడి 62 మంది మరణించారని అధికారులు తెలిపారు.కాగా, రాష్ట్రంలోని 32 జిల్లాలోని 31 లక్షల మందిని ప్రభావితం చేశాని చెప్పారు. బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు ఉప్పొంగడంతో మొత్తం 4,291 గ్రామాలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. దీంతో 66455.82 హెక్టార్ల మేర పంట నీట మునిగిందని వెల్లడించారు. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనలో అపశృతి.. కాన్వాయ్ కింద పడిన అభిమాని



చిలకలూరిపేట: 19-జూన్(ప్రజాపాలన ప్రతినిధి) : కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పర్చూరు వెళుతూ చిలకలూరిపేటకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాన్ పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. పట్టణంలోని వైఎస్ ఆర్ కాలనీకి చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని తెల్లమేకల శ్రీకాంత్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా పవన్ కళ్యాణ్ కాన్వాయ్ వద్దకు వెళ్లాడు. పవన్‌కళ్యాణ్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చే క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. ఆ వెనుకనే వస్తున్న వాహనం శ్రీకాంత్ కాళ్లపై నుంచి వెళ్లింది. గాయపడిన శ్రీకాంత్‌ను చిలకలూరిపేట 108 సిబ్బంది ఈఎంటి శోభన్‌బాబు, పైలెట్ ఉమామహేశ్వరరావులు తొలుత చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కొరకు గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించారు.

## రానున్నది రాహుల్ శకమే... జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అలెగ్జాండర్



చిలకలూరిపేట :19-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) దేశంలో రానున్నది రాహుల్ శకమేనని మోడీ అరాచక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది అని పల్నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అలెగ్జాండర్ మాట్లాడుతూ గాంధీ నెహ్రూ కుటుంబ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు మోడీ కుట్ర పన్నారని 2015లో మూసివేసిన నెషనల్ హెరాల్డ్ కేసు రీఓపెన్ చేయించారని ఆరోపించారు. పిసిసి సేవాదళ్ అధ్యక్షుడు యలమందా రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద అవినీతి ఆరోపణలు చేయడం ఆకాశం మీద ఉమ్మేయడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి విజయ్ కౌశిక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల్లో అన్ని రంగాల్లో అన్ని వర్గాల్లో పెట్టిన మంటలు ఆర్పే శక్తి ఒక్క రాహుల్ గాంధీ కి మాత్రమే ఉందని రాహుల్ జీ ప్రధాని అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ యం ప్రసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద కేక్ కట్ చేసారు కార్యకర్తలు కు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ ని అక్రమం గా విచారణ పేరుతో వేధించడాన్ని నిరసిస్తూ పట్టణం లో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

బలహీన వర్గాల నాయకుడు శిరమా కళ్యాణ్ బాబు సహచరులు అనుచరులతో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యం.రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులు గుజ్జు చంద్ర ఉప్పుటూరి అనిల్ కుమార్ మద్దు మాల ప్రసన్నాంజనేయులు మద్దాలి శ్రీనివాస రావు చేరెడ్డి శ్రీరాం రెడ్డి జాస్తి నాగాంజనేయులు వెంకటేష్ నటరాజ్ తేవర్ మర్రి భాస్కర్ రావు కారుచోల స్వప్న కుమార్ షేక్ బాషా షేక్ కరిముల్లా షేక్ మహమ్మద్ రఫీ కాటూరి కోటేశ్వరరావు అన్నప రెడ్డి వినయ్ కుమార్ జిల్లిబోయిన అమర్ నాథ్ బోయిడి అంకరాజు షేక్ సునీల్ బాబు షేక్ సుబాని అన్నప రెడ్డి సుబ్బారావు ఉప్పాల చంద్రయ్య ఇరపన ఆంజనేయులు శానం అరుణ్ కుమార్ చంద్ర యూత్ సభ్యులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిపథ్‌పై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ, ఫేజ్-1 ఆన్‌లైన్ టెస్టు ఉంటుంది. డిసెంబర్ 30 నాటికి తొలిబ్యాచ్ ట్రైనింగ్‌కు వెళ్తారు. త్రివిధ దళాల్లో ఇకపై సాధారణ నియామకాలు ఉండవు. అగ్నిపథ్ ద్వారానే ఇకపై నియామకాలు జరుగుతాయి. సైన్యానికి క్రమశిక్షణ తప్పనసరి. విధ్వంసాలకు పాల్పడిన వారికి సైన్యంలో చోటులేదు. యువత ఆందోళనల్లో పాల్గొనవద్దు. కేవలం అగ్నిపథ్ వల్లే ఆర్మీ నుంచి సిబ్బంది బయటకు వెళ్తారన్న వాదన సరికాదు. త్రివిధ దళాల నుంచి ఏటా సగటున 17,600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తున్నారు. వీరంతా రిటైర్మెంట్ తర్వాత ఏం చేస్తారని ఎవరూ అడగడం లేదు " అని వ్యాఖ్యానించారు.

## అగ్నివీరులను బీజేపీ కార్యాలయాల్లో గార్డులుగా తీసుకుంటాం: కైలాష్ విజయవర్గీయ వ్యాఖ్య

న్యూఢిల్లీ: అగ్నిపథ్ పథకంపై ఓ వైపు ఆందోళనలు కొనసాగుతుండటం, కేంద్రం సైతం పట్టుదలగా అగ్నివీరుల నియామక ప్రక్రియ నెలరోజుల్లో ప్రారంభిస్తామని చెబుతున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయవర్గీయ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పార్టీ కార్యాలయానికి సెక్యూరిటీ అవసరమైతే అగ్నివీరులకు తాను ప్రాధాన్యం ఇస్తానని విజయవర్గీయ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. కాగా, విజయవర్గీయ వ్యాఖ్యలను కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, శివసేన, ఏఐఎంఐఎం నేతలు తప్పుపట్టారు. దీనికి ముందు, మీడియాతో విజయవర్గీయ మాట్లాడుతూ..."అగ్నివీరులు మిలటరీలో నాలుగేళ్లు శిక్షణ పొంది సర్వీసు నుంచి బయటకు వచ్చేటప్పుడు రూ.11 లక్షలు పొందుతారు. అగ్నివీర్ బాడ్జి కూడా ఉంటుంది. బీజేపీ కార్యాలయానికి సెక్యూరిటీ కోసం ఎవరినైనా తీసుకోవాల్సి వస్తే అగ్నివీరులకు నేను ప్రాధాన్యం ఇస్తాను" అని అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి. యువకులు, దేశంలోని మిలటరీ సిబ్బందిని అగౌరవపరచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు.

# ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా?



మచిలీపట్నం టౌన్ : జూన్ 19, ప్రజాపాలనతెలుగుదేశం పార్టీ కార్యకర్త అయ్యప్ప కు తల పగిలి ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య ఇబ్బందులు పడుతుంటే, పోలీసులు సరైన సెక్షన్ ల కింద కేసు నమోదు చేయకపోవడం తో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శాంతియుతంగా ధర్నాకు పిలువునిచ్చి, గాయపడిన అయ్యప్పకు న్యాయం చేయమని అడగడం తప్పా? ఈ ధర్నాకు టీడిపి నాయకులు, కార్యకర్తలను ఎవరినీ వెళ్లనీయకుండా ఆదివారం ఉదయం 5 గంటల నుండి టీడిపి నాయకులకు, కార్యకర్తలకు పోలీసులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ స్టేషన్ లకు తరలించి కేసులు కడతం ఎంతవరకు సబబు... ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలియ చేసే హక్కు లేదా అని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి ఫణి కుమార్... ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అన్యాయం జరుగుతున్నప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని పోలీసులు గ్రహించాలి అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తకు అన్యాయం జరిగితే అధికార పార్టీ ఒత్తిళ్లతో పోలీసులు సరైన సెక్షన్ ల కింద కేసు నమోదు చేయకపోతే, సరైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయండి అని పోలీసువారికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పినను చెయ్యకపోవడం చే అన్యాయం జరిగిన కార్యకర్తకు న్యాయం చేయాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ధర్నాకు పిలుపునిస్తే, ఆదివారం తెల్లవారుజాము నుండే టీడిపి నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ స్టేషన్లలో గంటల తరబడి కూర్చోబెట్టి కేసులు పెట్టడం దుర్మార్గం కాదా అని ఫణికుమార్ ప్రశ్నించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులు గ్రహించాలని, అధికార పార్టీ ఒత్తిళ్లకు పోలీసులు తలగ్గకుండా అన్యాయం జరిగిన బాధితునకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు టీడిపి నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ స్టేషన్లకు తరలించి గంటల తరబడి కూర్చోబెట్టడం ప్రజాస్వామ్యంలో ఎంతవరకు సబబు అన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ముఖ్య ప్రణాళిక



మచిలీపట్నం టౌన్ : జూన్ 19, ప్రజాపాలన :యోగా వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసం , ఉత్సాహం కలుగుతాయని ,తెలివితేటలు పెరుగుతాయని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటరని మచిలీపట్నం నగర కమిషనర్ మోకా వెంకటేశ్వరమ్మ అన్నారు. జూన్21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సందర్భంగా ఉదయం మచిలీపట్నం మున్సిపల్ పార్క్ లో ఆంధ్రప్రదేశ్ యోగ సభ అ ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్య అతిథిగా మేయర్ వెంకటేశ్వరమ్మ హాజరయి ప్రసంగించారు. ఈ సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ షేక్ సిలార్ దాదా మాట్లాడుతూయోగా ప్రాముఖ్యతను ప్రపంచం అంతా గుర్తించిందని ,ప్రతి ఒక్కరూ యోగ సాధన చేసి ఆరోగ్యవంతులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మరియు సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు శ్రీ బొర్రా విఠల్ మాట్లాడుతూ నిత్య యోగ సాధన మరియు వ్యాయామం చేసిన వారికి కరోనా లాంటి మహమ్మారి రోగాలు కూడా ఏమీ చేయలేకపోయాయని తెలిపారు. పిల్లలందరూ చిన్న వయస్సు నుంచే యోగ సాధన చేసి ఆరోగ్య వంతులు కావాలన్నారు. ఈ సభలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటమే కాక సుప్రీం కోర్టు కూడా దేశంలోని జడ్జి లు అందరూ యోగా చేసి తీర్పులు ఇచ్చేటపుడు మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని ఆదేశించింది అని తెలిపారు. కరోనా సమయంలో కూడా మచిలీపట్నం లో యోగా క్లాసులు నిర్వహించినందుకుయోగా సంస్థ వారిని అభినందించారు. ఈ సభలో మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ యోగా,వాకింగ్ మరియు వ్యాయామాలు చేసి ఆరోగ్యం, ఆయుష్షు పెంచుకోవాలన్నారు. ఘంటసాల గురునాథ బాబు మద్దాల చింతయ్య యోగా క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శాస్త్రి, రామిశెట్టి దుర్గాప్రసాద్ పలువురు యోగా నిర్వాహకులు పాల్గొన్నారు..

# నేటి నుండి డిపార్ట్ మెంటల్ పరీక్షలు



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 19, ప్రజాపాలన జిల్లాలో నేటినుంచి ఏపీపీఎస్సీ నిర్వహించనున్న డిపార్ట్మెంటల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి 25 వరకు నిర్వహించనున్న డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణపై ఏపీపీఎస్సీ అధికారులు, పరీక్షల నిమిత్తం నియమించబడిన ఇతర అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు ఉ. 10 గం. ల నుంచి మ. 1. 00 గం.వరకు అదేవిధంగా మ. 3 గం. ల నుంచి సా. 6గం. ల వరకుఆన్ లైన్ ద్వారా డిపార్ట్మెంటల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. జిల్లాలో రెండు కేంద్రాల్లో పరీక్ష జరుగుతుండగా6, 197 మంది అభ్యర్థులు హాజరవనున్నారని అన్నారు. ఇందుకు జిల్లా సమన్వయ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి వ్యవహరిస్తారన్నారు. ఈ పరీక్షల నిమిత్తం ఇద్దరు లైజన్ ఆఫీసర్స్, ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఏపీపీఎస్సీ అధికారులు వీరిని సమన్వయ పరచుకుంటూ గదుల కేటాయింపు, సీటింగ్ ప్లాన్, ఇన్విజిలేటర్ల కేటాయింపు వంటివి చూసుకుంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. లైజన్ ఆఫీసర్స్ పరీక్షా కేంద్రాలకు ఉ.7.30గంటల కల్లా చేరుకోవాలని, ఏపీపీఎస్సీ అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ ఇతర అధికారులను సమన్వయ పరచుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా జిల్లా ఎస్పీ తగినంత సిబ్బందిని పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పరీక్షాకేంద్రాల వద్ద మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ పాకెట్లతో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిఎంఅండ్ హెచ్ అధికారిణికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 8 గం. ల నుంచి సా. 6 గం. ల వరకు విద్యుత్ నిరంతరాయంగా ఉండే విధంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఏపీఎస్ పీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, అభ్యర్థుల సెల్ఫోన్లు, సామాన్లు భద్రపరచు గదులను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పరీక్షా కేంద్రం ముఖద్వారం వద్దనే అభ్యర్థులకు కేటాయించిన హాల్టికెట్, గదుల వివరాలను బోర్డులపైప్రదర్శించాలని చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరిస్తున్నఅధికారులకు ఆయన సూచించారు. డిపార్ట్మెంటల్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ముందుగానేపరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. తమకు కేటాయించినసీట్లలోనే కూర్చోవాలని, కంప్యూటర్ సిస్టమ్ ఎలాంటి లోపాలు తలెత్తినా ఇన్విజిలేటర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిబంధనలను అనుసరిస్తూ పరీక్షలు వ్రాయాలని, అతిక్రమించిన వారిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## దత్త సాయి సన్నిధి లో శ్రీ తోట లక్ష్మీ గోపీనాథ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు,పేద ప్రజలకు మిటమిన్ మాత్రలు,అన్నం ప్యాకెట్ల పంపిణీ



చిలకలూరిపేట: 19-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) పట్టణములోని సుబ్బయ్యతోట లోగల శ్రీ దత్తసాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో శ్రీ తోట లక్ష్మీ గోపినాథ్,శ్రీ లలిత ల 25 వ వివాహ వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజలు జరిపి పేద ప్రజలకు మిటమిన్ మాత్రలు,అన్నం ప్యాకెట్ల పంపిణీ జరిగింది,వీధులలో ఉండే నిర్వశ్రేయలకు, అనాధలు కు,కూడా అన్నము ప్యాకెట్లు పంపిణీ చేశారు,ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ,ముఖ్యమైన రోజులలో ఇలా పేద ప్రజలకు ఆకలితీర్చడం అనేది దేవుడి అనుగ్రహం కలగ చేస్తుందని, పట్టణ పుర ప్రముఖులు శ్రీ తోట రామచంద్ర ప్రసాద్ సహకారం తో ఈ కార్యక్రమము జరిగినట్లు తెలిపారు,దాతలు ఆయుర్ ఆరోగ్య భోగ బాగ్యాలతో ఉండాలని పూజ చేశారు,ఈ కార్యక్రమంలో మానేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.దాతలు కోరిన ఏ రోజు అయిన అన్నదాన కార్యక్రమం జరుపుతామని తెలిపారు,

## నిరుపేదలకు తక్షణమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



నరసాపురం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇండ్ల స్థలాలు, ఇళ్లు లేని నిరుపేదలకు స్థలములు కేటాయించడం లేదా ఇళ్లు నిర్మించి ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం, కాలయాపన చేస్తుందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విమర్శించారు. పట్టణంలోని 29వ వార్డులో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిపిఎం బృందం పర్యటించింది ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను ఆరా తీశారు. ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా తమకు ఇప్పటివరకూ ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వడం ఏమీ జరగలేదని ప్రజలు తెలిపారని అన్నారు. మూడేళ్ల నుండి ఇల్లు నిర్మించి ఇస్తామంటూ అశలు కల్పిస్తూ తిప్పటం తప్ప స్థలము లేదు ఇల్లు లేదు అని లబ్ధిదారులు పోతున్నారని ఆయన తెలిపారు అరకొర సౌకర్యాలతో రేకులషెడ్డులో అద్దెకు ఉంటూ అనేక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నామని తమకు ఇల్లు ఇప్పుడు నిర్మిస్తారో అని వేయికళ్ళతో ఎదురు చూస్తున్నామని ప్రజలు తమ ఇబ్బందులను తెలిపారని ఆయన అన్నారు. నిరుపేద లబ్ధిదారులకు తక్షణం స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో పోరాటం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంచిలి నీలకంఠం, వంగా సాగర్, పొన్నాడ మల్లేష్, చింతపల్లి గంగయ్య, డేవిడ్ రాజు, అందే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళల పట్ల బాధ్యతలేని ప్రభుత్వం



నరసాపురం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వం ఒంటరి మహిళల పెన్షన్ అర్హతలను సవరించి వారి వయోపరిమితిని 35 సంవత్సరముల నుండి 50 సంవత్సరంలకు పెంచడాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వివిధ కారణాలతో ఒంటరిగా జీవిస్తున్న మహిళలను ఆదుకోవాలనే సద్దుద్దేశంతో ఒంటరి మహిళల పింఛనుకు శ్రీకారం చుట్టారని పట్టణ ప్రాంతాలలో 35, గ్రామీణ ప్రాంతాలలో 30 సంవత్సరాలు నిండిన ఒంటరి మహిళలకు అప్పటి తెదేపా ప్రభుత్వం పింఛను అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఒంటరి మహిళల విభాగంలో సుమారు 1,88,62 మంది ఫించను అందుకుంటున్నారని పాత నిబంధనల ప్రకారం ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఒంటరి మహిళలు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం విధించిన తాజా నిబంధనలతో వారిలో చాలామంది పింఛను కోల్పోయే ప్రమాదం ఉందని డాక్టర్ రాజ్యలక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతోనే కాకుండా ఏ ఒక్కరిని వదిలి పెట్టకుండా అందరి జీవితాలతో ఆటలాడుతోంది అనడానికి ఇది తాజా నిదర్శనమని ఆమె విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని జరుగుతున్న అత్యాచారాలను చూస్తే తెలుస్తుందని పైపెచ్చు ఒంటరి మహిలకు ఎటువంటి అండా లేకుండా చేస్తున్న ఈ ప్రభుత్వం యొక్క పోకడలను తాము తీవ్రంగా ఇండిస్తున్నామని ప్రభుత్వానికి వంటరి మహిళలపై ఏమాత్రం బాధ్యత ఉన్నా ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## నూతన వస్త్రబహుకరణ ఫంక్షన్ కు విచ్చేసిన ప్రత్తిపాటి



గుంటూరు చిలకలూరిపేట: 19-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) :గుంటూరు పట్టణంలోని గొంది సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు దివ్య రామకృష్ణ గారి కుమారుని నూతన వస్త్ర ఫంక్షన్ కు విచ్చేసి ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు, ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివ రావు గారు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు, యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు గారు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు గారు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఇంటి గోడను కుల్చటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో అధికార వైకాపా నాయకుల ఆదేశాలతో తెలుగుదేశంపార్టీకి చెందిన వారి ఆస్తుల విధ్వంసంలో పోలీసులు, రేవిన్యు, ఇతర అధికారులు చట్టం పరిధి దాటి ఆస్తుల, శాంతి భద్రతల విఘాతంలో పాలు పంచుకోవడం సరికాదు,మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు గారి ఇంటి గోడ కూల్చివేతలో ఈ తీరు చోటు చేసుకోవడం శోచనీయం, పౌరుల ఆస్తులు కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉండగా వారే పాలక వైకాపా పార్టీకి తొత్తులుగా మారి ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ నాయకుల ఆస్తులను, ప్రాణాలను బలిగొంటున్న తీరు అత్యంత హేయమైన చర్యరాష్ట్రంలో అధికారులు రాజ్యాంగం ప్రకారం వ్యవహరించలేనప్పుడు ఉదొాలగాలే తప్ప జగన్ రెడ్డి కక్ష సాధింపుకు పావులుగా ఉపయోగపడరాదు, అయ్యన్న పాత్రుడు గారికి నోటీసులు ఇస్తామంటూ పోలీసుల డ్రామా, దౌర్జన్యంగా ఇంటి గోడ కూల్చడం చూస్తుంటే జగన్ రెడ్డి గట్టిగానే భయపడినట్టు కనిపిస్తుంది. ఉత్తరాంధ్రలో చంద్రబాబు గారి పర్యటనకు వచ్చిన జన ప్రభంజనం జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చూసి భయపడి ఇలాంటి పిరికిపంద చర్యలు మొదలెట్టారు. అయన్నపాత్రుడు గారిపై వైసిపి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము మూడేళ్ల తరువాత కూడా రాష్ట్రంలో అభివృద్ధి శున్యం అభిరుద్ది చేయటం చేతకాక వైసీపీ ప్రభుత్వం చేపట్టిన గడప గడప కార్యక్రమంలో ప్రజలు వైకాపా మంత్రులను, ఎమ్మెల్యే లను నిలదిస్తుంటే, ప్రజల వ్యతిరేకత సహించలేక ప్రతిపక్ష నేతల ఇళ్లు కూల్చడం, అక్రమ అరెస్టులు చేయటం ప్రసుత పరిస్తితులలో ప్రజల దృష్టి మల్లించటం జగన్ రెడ్డి కి అలవాటుగా మారింది ఇకనైనా వైకాపా నాయకులు కక్ష సాధింపు చర్యలు మనుకొక పోతే ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పటానికి సిద్దంగా ఉన్నారని యన్,టి,ఆర్, భవన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పున్నయ్య నాయక్, భట్లురు సర్పంచ్ ఈదర రామారావు, హాస్పటల్ కమిటీ మాజీ డైరెక్టర్ రాంబో బుడె, పట్టణ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ చిన అబ్దుల్లా, శ్రీహరి, శిఖ కొండలు, మాల్లాల నరసయ్య, షేక్ ముస్తఫా, %ఎ% మస్తాన్రావు, సయ్యద్ కిరోసిన్ సైదా, పాల్గొన్నారు

## అయ్యన్న పాత్రుడు ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం:డాక్టర్ కోడెల శివరామ్



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: బిసిలే నా మొదటి ప్రాధాన్యం, బిసిల సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తున్న అని చెప్తున్న ముఖ్యమంత్రికి బిసి నేతల పై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటుని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ గారు అన్నారు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి బిసిలు అంటే చిన్న చూపు తగదన్నారు ఉత్తరాంధ్ర నుండి బలమైన బిసి నేత గా ఉన్న అయ్యన్నపాత్రుడు ఎంతో మంది బిసి నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు అధికారులు చెప్పినట్లు ఇంటి నిర్మాణంలో ఏమైనా ఉంటె ముందస్తుగా నోటీసు ఇవ్వాల్సి ఉంది కాని ఎవ్వరికి నోటీసు ఇవ్వకుండా బలమైన బిసి నేత అయ్యన్నపాత్రుడు ఇంటి ప్రహరీగోడ కూల్చడం దుర్మార్గం అన్నారు. అయ్యన్న పాత్రుడు పై ప్రభుత్వం తీసుకున్న ఈ కక్షపూరితమైన దోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు.

## ఏఎన్నార్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థుల 50 వసంతాల స్వర్ణోత్సవ కార్యక్రమాలు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 19: గుడివాడ ఏఎన్నార్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థుల 50 వసంతాల స్వర్ణోత్సవ కార్యక్రమాలను పట్టణంలోని ఉపద్రష్ట ధర్మ సత్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహమేరా జీవితం అంటూ నిర్వహించిన మిత్రమా స్వాగతంలో పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు.గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో 1972 – 79 బ్యాచ్ పూర్వ విద్యార్థుల 50 వసంతాల స్వర్ణోత్సవ ఆత్మీయ కార్యక్రమాలను పట్టణంలోని ఉపద్రష్ట బ్రాహ్మణ ధర్మ సత్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మిత్రమా స్వాగతం అనే కార్యక్రమంలో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పది మందితో ప్రారంభమైన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నేడు 150 మందికి చేరిందని ఆత్మీయ సంఘ కన్వీనర్ మల్లికార్జున రావు తెలిపారు. 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఏడాది మిత్రమా స్వాగతం అంటూ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘ కార్యదర్శి మూర్తి అన్నారు. 50 వసంతాల ఆత్మీయ సమావేశంలో దేశం నలుమూలలకు చెందిన 1972–79 బ్యాచ్ కు చెందిన ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి : ప్రతిపక్ష నేతలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలిఅయ్యన్నపాత్రుడు ఇంటి గోడను అర్ధరాత్రి కూలగొట్టడం జగన్ ప్రభుత్వ ఆరాచకత్వానికి పరాకాష్ట.ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ కేసులు బనాయింపులతో కాలం గడపడమే సరిపోతుంది.తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన బిసి సామాజిక వర్గ నేతల్ని ఈ ప్రభుత్వం వెంటాడి వేధిస్తుంది.కనుక ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రతిపక్ష నేతల్ని వేధించడం మాని పాలనపై దృష్టి పెట్టాలి.లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసీపీ ని బంగాళాఖాతంలో కలిపేస్తారు అని రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు అన్నారు.

## వెదిరేశ్వరం సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ నిర్మాణానికి విరాళం అందించిన మహేంద్ర రాము...



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :కోనసీమజిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ నిర్మాణానికి మహేంద్రా గ్రూప్ అధినేత కర్రి రామకృష్ణారెడ్డి లక్ష (1,00,000/-) రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. ఈ విరాళాన్ని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ బాద్యులు బండారు సత్యానందరావు చేతులమీదుగా ఈ విరాళాన్ని చర్చి నిర్మాణాకి ఈరోజు అందించడం జరిగింది. వెదిరేశ్వరం యం.పి.టి.సి. గంటా సుబ్బారావు తమ నిధులనుండి చర్చికి బోర్ వేయించడం జరిగింది. ఈసందర్భంగా బండారుసత్యానందరావు మరియు వెదిరేశ్వరం గ్రామ పెద్దలు, చర్చ్ సంఘ పెద్దలు మాట్లాడుతూ ఆస్తిపాస్తులు, ధనం వున్న వాళ్ళు చాలామంది వుంటారు, కానీ వారిలో దానగుణం వున్న వాళ్ళు కొద్ది మందే వుంటారనీ, అలా దానగుణం వున్నా కానీ వారికి అర్ధంచేసుకొనే కుటుంబం ఉండాలనీ ఆవరుసలో మహేంద్ర రాము ముందుటారని వారు అన్నారు. రాము గారికి ఆప్రభువు దయవల్ల సంపూర్ణ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని వారు ఆకాంక్షించారు. మహేంద్ర రాము మాట్లాడుతూ ఈచర్చి నిర్మాణానికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వెదిరేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యపరాజు నరసింహరాజు, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షుడు సయ్యపరాజు రామకృష్ణంరాజు, రావులపాలెం మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, వెదిరేశ్వరం యం.పి.టి.సి.గంటా సుబ్బారావు, కర్రి రామకృష్ణారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పెనుమాళ్ళ అన్నవరం,గుమ్మడి రాజబాబు, భట్నవిల్లి సత్యనారాయణ, తోరం రవి, గుమ్మడి జాన్, హరీష్, పణీకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 19: పమిడిముక్కల మండలం జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మండలంలోని చోరగుడి గ్రామంలో మణిమాల వినుకొండ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకునే వయసులో పిల్లలు బడిలో ఉండాలి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :పిల్లలు బాల కార్మికులుగా మారకుండా పూర్తి సార్వత్రిక సామాజిక రక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్, ఈశ్వర్ విద్యాలయ మహిళా జూనియర్ కళాశాల వారు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించుటకు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి "పిల్లలు ఉండాల్సింది బడిలో పనిలో కాదు" అనే నినాదాలు చేసారు. అనంతరం చెముడులంక రామాలయం సెంటర్లలో విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన నృత్యరూప ప్రదర్శన ఎంతో సందేశాత్మకంగా సాగింది.చదువుకునే వయసులో పనిలో ఉంటే ఎదురయ్యే ఇబ్బందులు, చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థిని విద్యార్థులు అద్భుతంగా కళ్లకు కట్టినట్లు ఈ ప్రదర్శన ద్వారా తెలియజేసారు.ఈ విద్యాసంస్థల అధినేత ఉమారాణి మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండకుండా పనిలో ఉండటం ప్రస్తుత రోజుల్లో చాలా బాదాకరమన్నారు.చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు.అలాగే చక్కటి సందేశాన్ని నృత్య రూప ప్రదర్శన ద్వారా అందించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## అయన్నపాత్రుడిపై వైకాపా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



మచిలీపట్నం టౌన్ : జూన్ 19, ప్రజాపాలన: మాజీ మంత్రి అయ్యనపాత్రుడి పై వైసీపీ అరాచక ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు, అనైతిక చర్యలను మచిలీపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ తరఫున టీడిపి ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్ ఆదివారం ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు.నోటీసులు ఇస్తామంటూ పోలీసుల డ్రామా,దౌర్జన్యంగా ఇంటి గోడ కూల్చడం దారుణం.ఉత్తరాంధ్రలో చంద్రబాబు పర్యటనకు వచ్చిన జన జాతర, ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకత చూసి పిరికిపంద చర్యలు పూనుకున్నారు.మూడేళ్ల తరువాత కూడా ప్రతిపక్ష నేతల ఇళ్లు కూల్చడం, అరెస్టులనే నమ్ముకున్న వైసీపీ ప్రభుత్వ దుస్థితి చూస్తుంటే జాలేస్తుందన్నారు.

## ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



పెనుగంచిప్రోలుజూన్ 19 ప్రజాపాలనప్రతినిధి: మే జర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమా రి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి రైతులు పెద్ద సంఖ్యలో పాలాభిషేకం చేశారు. పంట ఇన్సూరెన్స్ ప్రథకం క్రింద ప్రతి ఒక్క రైతు ఖాతాలో 48 వేల రూపాయలు పంట ఇన్సూరెన్స్ కింద డబ్బులు అకౌంట్ లో పడ్డాయి ఈ సందర్భంగా రైతులు చాలా సంతోషంతో, ఆనందాన్ని వ్యక్తం చేశారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ఈ వి ధంగా రైతాంగానికి క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ ఇవ్వడం అనేది ఒక పెద్ద విప్లవాత్మకమైనటు వంటి చర్య అని సర్పం చ్ పద్మ కుమారి, పెనుగంచిప్రోలు గ్రామాభివృద్ధి కమి టీ చైర్మన్ వేల్పుల రవికుమార్ గ్రామ రైతు కాకాని గో పయ్య, మండల వ్యవసాయ అభివృద్ధి బోర్డు చైర్ప ర్సన్ చుంచు బెనర్జీ, మామిడి వెంకటేశ్వరరావు దురి శాల రంగయ్య, నిమ్మతోట గోవిందు ఇంకా అనేక మంది రైతులు పెద్ద సంఖ్యలో చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని స్వీట్లు పంచుకుని అదే విధంగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు ఈ క్రమంలో మహిళా నాయకురాలు కాకాని పద్మ, వార్డ్ నెంబర్లు బత్తుల ఆంజనేయులు, ఇంకా అనేక మంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలకు వెళ్లే రహదారులను నిర్మించాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 19: గుడివాడ రూరల్ మండలంలోనీ జగనన్న కాలనీలకు వెళ్లే రహదారులను నిర్మించాలని సీపీఎం పార్టీ నాయకులు పలు గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గుడివాడ రూరల్ మండలం గొల్వే పల్లి, వేల్పూరు గ్రామాల్లోనీ జగనన్న కాలనీలకు వెళ్లేందుకు కనీసం రహదారులు కూడా లేకపోవడాన్ని ఖండిస్తూ లబ్ధిదారులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఆర్భాటంగా ప్రభుత్వం లే అవుట్లు వేసి ప్లాట్లను కేటాయించిందని, కానీ ఆ ప్లాట్ లకు వెళ్లేందుకు కనీసం రహదారి కూడా లేక లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సిపిఎం పార్టీ నాయకులు అర్సిపి రెడ్డి అన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ లేఅవుట్ల ప్లాట్ లకు వెళ్లేందుకు రహదారులు నిర్మించుకుంటే ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆర్.సి.పి రెడ్డి పేర్కొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 20, జూన్ 2022

## భూమాతకు సత్తువనిచ్చే సంకల్పం

ఎడారులు వేరు, ఎడారీకరణ జరగడం వేరు. మానవ తప్పిదాల వల్ల భూములు ఎడారీకరణకు గురవడం ఇప్పుడు ప్రపంచం ముందున్న పెద్ద సమస్య. తగని వ్యవసాయ పద్ధతులు, కాలుష్యం, అడవుల నరికివేత, యుద్ధాలు లాంటివెన్నో దీనికి కారణం. ఎడారీకరణ భూమిని నిస్సారం చేస్తుంది. దీనివల్ల ఆహార అభద్రత, నీటి కొరత లాంటి విపరిణామాలు తలెత్తుతాయి.తద్వారా వలసలు, పేదరికం పెరుగుతాయి. అందుకే నిరుపయోగమైన భూములను తిరిగి సస్యశ్యామలంగా మార్చాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిస్తోంది. దీనికి సౌర, పవన శక్తులు సహకారం అందించగలవని శాస్త్రవేత్తలు ఆశ పెడుతున్నారు. రానున్న దశాబ్దకాలంలో చైనా విస్తీర్ణానికి సమానమైన భూమిని సారవంతం చేయాలని ప్రపంచం సంకల్పించుకోవడం శుభసూచకం.ప్రతి సంవత్సరం జూన్ 17ను 'ప్రపంచ ఎడారీకరణ, కరువు పోరాట దినోత్సవం'గా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి 1994లో ప్రకటించింది. దీని ముఖ్యోద్దేశం నిరుపయోగంలో ఉన్న భూమిని సస్యశ్యామలమైన భూమిగా మార్చడం. ఆ భూమిని పునరుద్ధరించడం ద్వారా ఆర్థిక స్థితిని మెరుగుపరచడం. దీనివల్ల నూతన ఉద్యోగ కల్పన జరుగు తుంది. ఆహార భద్రత పెరుగుతుంది.అంతేగాక జీవన వైవిధ్యాన్ని పునరుద్ధరించడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ చర్యల వలన భూమిపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పడతాయి. తద్వారా భవిష్యత్ తరాలవారికి భూమి మరింత నివాస యోగ్యం అవుతుంది.సముద్రాలు, మహాసముద్రాలు, మంచు ఖండం అంటార్కిటికా మినహా మిగిలిన భూమిపై వ్యవసాయం, రహదారులు, పరిశ్రమలు, గృహనిర్మాణాల కోసం మానవులు నిరంతరం కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు. ఈ నూతన ఆవిష్కరణల వల్ల అవసరమైన మేరకు తప్ప మిగతా వాటివల్ల సహజ పర్యావరణ వ్యవస్థలు నాశనం అవుతున్నాయి. అటవీ నిర్మూలన, తగని, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వైపరీత్యాలు, కొన్ని సందర్భాలలో మానవ తప్పిదాలైనా యుద్ధాల వలన కూడా సారవంతమైన భూమి ఎడారిగా మారు తోంది.పర్యావరణ వ్యవస్థలు విపరీతంగా దోపిడీకి గురవటం, అతిగా మైనింగ్ కార్యకలాపాలు, కలుషిత నీటిపారుదల వలన కూడా భూమి ఎడారి అవుతుంది. తద్వారా ఆ ప్రాంతం అసహజ ఎడారీ కరణ అవుతుంది. ఈ ఎడారీకరణలో భూమి పూర్తిగా లేదా పాక్షికంగా ఎండిపోతుంది. దాని ఫలితంగా ఆ ప్రాంతమంతటా తీవ్ర కరువు ఏర్పడుతుంది. ఈ కరువు, కాటకాలతో మానవాళి జీవనం అస్తవ్యస్త మవుతుంది. ఈ అసహజ ఎడారీకరణ అనేది ప్రకృతి రీత్యా ఏర్పడిన సహజ ఎడారులను సూచించదు. ఇది ముమ్మాటికీ మానవ తప్పిదాల వలన జరుగుతుంది. అనేక దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతి పెద్ద ప్రమాదాలలో ఇది మైఖ్యమైనది. ఇది భూమి స్థితిని, సాంద్రతను క్రమంగా క్షీణింపజేసే ప్రక్రియ.వాస్తవం ఏమిటంటే, ప్రపంచంలోని గ్రామీణ పేదలలో చాలా ఎక్కువ భాగం ఈ భూములపైనే నివసిస్తు న్నారు. దీని అర్థం వారు నీటి కొరత, కరువులు, అధిక ఉష్ణోగ్రత, పేదరికం, ఆహార అభద్రత, సంఘర్షణల బారిన మరింతగా పడను న్నారనే! ఎడారీకరణ వలన మరో పెనుముప్పు, నీటి కొరత. 2025 నాటికి 180 కోట్ల మంది సంపూర్ణ నీటి కొరతను ఎదుర్కో వాల్సిన ప్రమాదం ఉంది. ప్రపంచంలోని మూడింట రెండు వంతుల మంది నీరు అందని పరిస్థితులలో జీవిస్తారు. మనం ప్రతిరోజూ చూసే వార్తా నివేదికలను బట్టి, గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచ వాతావరణ విధానాలు మారుతున్నాయని సులభంగా గుర్తించవచ్చు. తరచుగా వర్షాలు కురిసే ప్రదేశాలలో కూడా కరువు అనేది ఒక సాధారణ విషయం అవుతోంది. కొద్దిపాటి చినుకులు కూడా అరుదుగా పడే దేశాల్లో ఆకస్మిక వరదలు సంభవిస్తు న్నాయి.వాతావరణ మార్పు అనేది నెమ్మదిగా మన ప్రపంచంపై అంటే మానవాళికున్న ఏకైక ఇంటిపై ప్రభావం చూపుతోంది. ప్రతి సంవత్సరం మనం 12 మిలియన్ హెక్టార్ల భూమిని కోల్పోతున్నాం. ప్రపంచ అటవీ విస్తీర్ణం 13 మిలియన్ హెక్టార్లు తగ్గిపోతోంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం%--% కరువు, ఎడారీకరణ కారణంగా సుమారు 1.9 బిలియన్ హెక్టార్ల భూమి క్షీణిస్తోంది. ఈ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా 150 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా ఉత్తర అమెరికా, ఆఫ్రికా ఖండాలలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఆ ప్రాంతాలలో పొడి భూముల్లో దాదాపు మూడు వంతులు ఎడారులయ్యాయి.ప్రపంచంలో వ్యవసాయం కోసం ఉపయోగించే పొడి భూముల్లో కూడా 70 శాతం వివిధ రకాల కారణాలతో నిస్సారమవుతున్నాయి. ఆఫ్రికా ఖండంలో భూమి ఎడారిగా మారడంతో గత ఐదేళ్లలో 6 కోట్ల మంది ప్రజలు వలసలు వెళ్లారు. వాస్తవానికి 2025 నాటికి ఆఫ్రికాలోని సారవం తమైన భూమిలో మూడింట రెండు వంతులు ఎడారీకరణకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇక భారతదేశంలో మొత్తం భౌగోళిక ప్రాంతం 328.72 మిలియన్ హెక్టార్లలో దాదాపు 97.85 మిలియన్ హెక్టార్ల భూమి క్షీణతకు గురయింది. ఇందులో రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, లదాఖ్, జార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాలున్నాయి. అయితే ఈ ఎడారీకరణకు పరిష్కారం ఉందా? అంటే ఉందనే! దానికి ఉత్తమమైన వ్యవసాయ పద్ధతులు అవలం బించటం, కరువు నిరోధకత కలిగిన వివిధ పంటలు సాగుచేయటమే మార్గం.అలాగే శాస్త్రవేత్తలు ఎడారులలో సమృద్ధిగా కనిపించే రెండు విషయాలను గమనించారు. అవి ఒకటి సూర్యుడు, రెండవది గాలి. సహారా ఎడారిలో భారీ సంఖ్యలో సోలార్ ప్యానెళ్లు, విండ్ టర్బైన్లను నిర్మించడం ద్వారా వర్షపాతం, వృక్షసంపద, ఉష్ణోగ్రతలపై అవి ప్రభావం చూపుతాయని కనుగొన్నారు. విండ్ టర్బైన్ల ద్వారా ఈ ప్రాంతంలో కురిసే వర్షాన్ని రెట్టింపు చేయవచ్చని వారు గుర్తించారు. సహారా ఎడారిలోని తొమ్మిది మిలియన్ చదరపు కిలోమీటర్ల మేరా సౌర, పవన కేంద్రాలను ఏర్పాటు చేయవచ్చు.ఎందుకంటే ఇక్కడ తక్కువ జనాభా ఉంటుంది. సౌర, పవన క్షేత్రా లకు అనువైన ప్రదేశం కూడా. దాని ప్రకారం, ఈ ఎడారిలో ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం వినియోగించే విద్యుత్ కంటే నాలుగు రెట్ల ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. దీనికి కొన సాగింపుగా సాహెల్ ఎడారి ప్రాంతంలో కూడా ఈ తరహా ప్రయో గాలు జరిగాయి. దీని అనంతరం ఇక్కడ సంవత్సరానికి 20 మిమీ నుండి 500 మిమీ మధ్య వర్షపాతం నమోదు అవుతుందని యూని వర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ (అమెరికా) వారి అధ్యయనం తేల్చింది. ఫలితంగా, వృక్ష సంపద సుమారు 20 శాతం పెరుగు తుందని గుర్తించారు.ఇది ప్రపంచంలోని అన్ని దేశాల ప్రధాన సమస్య. కాబట్టి అన్ని దేశాలూ సమష్టిగా పరిష్కారాలను కనుగొనాలి. సహారా తరహా సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల వ్యవస్థాపన నిజంగా ఎడారీకరణను ఆపగలిగితే అన్ని దేశాలూ ఆ వైపుగా పయనించాలి. అభివృద్ధి చెందు తున్న దేశాలకే ఎడారీకరణ ముప్పు ఎక్కువగా ఉన్నది.కాబట్టి దీన్ని అరికట్టడానికి మనం తక్షణమే వ్యవసాయాన్ని పరిరక్షించాలి, నీటి కాలుష్యాన్ని అరికట్టాలి, వాయు కాలుష్యాన్ని అదుపులో ఉంచాలి, సహజ ప్రకృతి సంపదను కాపాడుకోవాలి, అడవులను నిర్మూలించ కుండా పరిరక్షించుకోవాలి, రసాయన క్షిపణుల వాడకం తగ్గించాలి. ముఖ్యంగా యుద్ధాలు జరగకుండా జాగ్రత్త పడాలి.ఒక విధంగా చెప్పాలంటే మన శరీరాన్ని ఏవిధంగా ప్రతిరోజూ పరిరక్షించు కుంటామో అదే విధంగా మనకు ఉన్న ఏకైక నివాసం మన భూమిని కూడా అలాగే కాపాడుకోవాలి. ఇందుకు ప్రపంచ దేశాలు పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలి. లేదంటే ఏదో ఒకరోజు ఈ మానవాళి మొత్తం శాశ్వత నిద్రలోకి పయనించటం ఖాయం.అందుకే ప్రపంచ దేశాలు రానున్న దశాబ్దంలో బిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. ఈ పునరుద్ధరించాలన్న ప్రాంతం సుమారు చైనా దేశ విస్తీర్ణానికి సమానం. ఇన్ని హెక్టార్ల భూమిని పునరుద్ధరిస్తే మానవాళికీ, పుడమికీ భారీ ప్రయోజనాలను అందించగలమని ఐక్యరాజ్యసమితి పేర్కొన డం శుభపరిణామం.

# వెంకయ్య రాష్ట్రపతి అయ్యేనా?



ఉపరాష్ట్రపతులు రాష్ట్రపతిగా పదోన్నతి పొందే సంప్రదాయమున్నది. మరి ప్రస్తుత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడూ రాష్ట్రపతి అవుతారా? దక్షిణ భారతావనికి చెందిన వెంకయ్యను బిజెపి అధిష్టానవర్గం ఏ మేరకు ఆదరిస్తుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది.రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు జరగనున్న ఎన్నికలపై హిమాచలం నుంచి కన్యాకుమారి దాకా ఎంతోమంది ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఉపరాష్ట్రపతులుగా ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి. గిరి, ఆర్. వెంకట్రామన్, డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్ నారాయణన్‌లు రాష్ట్రపతులయ్యారు. అదే కోవలో వెంకయ్యకు రాష్ట్రపతిగా పదోన్నతి లభించగలదని ముఖ్యంగా దక్షిణాది ప్రజలు ఆశిస్తున్నారు. 1992లో రాష్ట్రపతిగా ఆర్. వెంకట్రామన్, ఉపరాష్ట్రపతిగా డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ఉన్నారు. శంకర్ దయాళ్ శర్మ ఉపరాష్ట్రపతి కాక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఎన్‌టి రామారావును అప్పటి గవర్నర్ రామ్‌లాల్ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడంతో ఏర్పడిన సంక్షోభం పరిష్కారానికి ప్రధాని ఇందిర.. డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా పంపారు. కాషాయ వస్త్రాలు ధరించే ఎన్‌టిఆర్‌ను శంకర్ దయాళ్ శర్మ అభిమానించేవారు. ఆ తరువాత ఉపరాష్ట్రపతిగా ఉన్న శంకర్ దయాళ్ శర్మను రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రధాని పీవీ నరసింహారావు ప్రకటించారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్న ఎన్‌టిఆర్ కాంగ్రెస్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. తన అభ్యర్థిత్వాన్ని ఎన్‌టిఆర్ వ్యతిరేకించటంతో శంకర్ దయాళ్ శర్మ మనస్తాపం చెందారు. శంకర్ దయాళ్ శర్మకు ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆర్ వెంకట్రామన్ రాష్ట్రపతి అయ్యారు. తొలి ఉపరాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయ్యారు. తదనంతరం జాకీర్ హుస్సేన్, వి.వి. గిరి, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్. నారాయణన్‌లు రాష్ట్రపతులుగా పదోన్నతులు పొందారు. 1992లో శంకర్ దయాళ్ శర్మను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన సమయంలో ఎన్‌టిఆర్ నల్లమల అడవుల్లో సినిమా షూటింగ్‌లో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ దయాళ్ శర్మపై హరిజన అభ్యర్థిని రంగంలోకి దించుతామని ఎన్‌టిఆర్ ప్రకటించారు. ప్రతిపక్షాలకు అభ్యర్థి దొరకలేదు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన రాజ్యసభ సభ్యుడు ఒకరు ఉపరాష్ట్రపతిగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారని, ఆయన ఎవరో తెలుసుకోవాలని మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మమ్ములను ఆదేశించారు. దీంతో మేము ఆరా తీయగా ఆ అభ్యర్థి మా బెంచీలో కూర్చొనే జి.జి స్వెల్ అని వెల్లడయింది. ఆయనను విపి సింగ్ వద్దకు తీసుకు వెళ్ళాం. ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేయాలని భావించిన స్వెల్ ఊహించని విధంగా రాష్ట్రపతి అభ్యర్థి అయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ దయాళ్ శర్మకు 6,75,504 ఓట్లు (65.65 శాతం), నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి జి.జి. స్వెల్‌కు 3,46,485 ఓట్లు (35.35 శాతం) వచ్చాయి. శంకర్ దయాళ్ శర్మ 3,29,317 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1992 ఆగస్టులో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగింది. ఎన్‌టిఆర్‌తో మాట్లాడితే బాగుంటుందని ప్రధాని పీవీకి మేము (తెలుగుదేశం పార్టీ ఎంపీలు) సూచించాం. ?? రాష్ట్రపతి ఎన్నికల్లో అనవసరమైన గందరగోళం చోటు చేసుకొంది. మళ్లీ అటువంటి పరిస్థితికి తావు లేకుండా ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవంగా, సాఫీగా జరగాలంటే ముందుగా ఎన్‌టిఆర్‌తో మాట్లాడటం మంచిదని సూచించాం. పీవీ.. ఎన్‌టిఆర్‌కు ఫోన్ చేసి 'రామారావు గారూ, మీరు ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు? మీరు హైదరాబాద్‌లో కూర్చుంటే ఎట్లా, ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించాలి. రేపు ఉదయం విమానంలో ఢిల్లీ రండి. విమానాశ్రయం నుంచి నేరుగా మా నివాసానికి అల్పాహార విందుకు రావాలి' అని ఆహ్వానించారు. పీవీ ఆహ్వానం మేరకు ఎన్‌టిఆర్ ఉదయం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఆ చర్చల్లో కెఆర్ నారాయణన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. 7%--%రైసీనా రోడ్‌లో మింటే పద్మనాభం నివాసంలో ఎన్‌టిఆర్ విడిది చేశారు. అక్కడ విలేఖరులతో కె.ఆర్ నారాయణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు చేసినట్లు ఎన్‌టిఆర్ ప్రకటించారు. 'నేను ఇంకా మా పార్టీలోను, మిగిలిన పార్టీలతోనూ చర్చించి ఏకాభిప్రాయం సాధించాలి. ఇవి పూర్తికాక ముందే ఈ పెద్ద మనిషి ఏమిటి ఇలా అభ్యర్థిని ప్రకటించారని' పీవీ విస్తుపోయారు. అంతకుముందు కేరళకు చెందిన ఉన్నత విద్యావంతుడు కెఆర్ నారాయ ణన్‌ను ఉపరాష్ట్రపతిగా పరిశీలిస్తున్నట్లు ప్రధాని పీవీ... ఎన్‌టిఆర్ దృష్టికి తెచ్చారు. ప్రతిపక్షాలు సహకరించాలని పీవీ చేసిన అభ్యర్థనను ఎన్‌టిఆర్ అంగీకరించారు. ఆ తరువాత ప్రెస్ మీట్ పెట్టి ఉపరాష్ట్రపతిగా కె.ఆర్ నారాయణన్ పోటీ చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ ప్రకటించారు. లోక్‌సభ, రాజ్యసభల్లోని 713 ఓట్లల్లో జోగేందర్ సింగ్‌కు ఒకే ఓటు వచ్చింది. దీంతో నారాయణన్ భారీ ఆధిక్యతతో ఎన్నికయ్యారు. 2017లో ఉపరాష్ట్రపతి పదవికి తన పేరు పరిశీలనకు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు అంతగా సుముఖత చూపలేదు. అప్పట్లో నేను ఐదారుసార్లు ఫోన్ చేసి రాష్ట్రపతి కావటానికి తొలిమెట్టు ఉపరాష్ట్రపతి పదవి కనుక దానిని అంగీకరించాలని సూచించాను. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వివి గిరి, ఆర్. వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్ నారాయణన్‌లు ఉపరాష్ట్రపతులుగా చేసి రాష్ట్రపతులుగా పదోన్నతులు పొందారు కనుక ఆ పరంపరలో మీకూ రాష్ట్రపతిగా అవకాశం వస్తుందని చెప్పాను. మరలా ఎటుతిరిగీ భారతీయ జనతాపార్టీ అధికారాన్ని నిలబెట్టుకొంటుంది కనుక మీకు ఖాయంగా రాష్ట్రపతి అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నాను. నీలం సంజీవరెడ్డి తరువాత మరలా 40 ఏళ్ళకు ఒక తెలుగువాడు రాష్ట్రపతి అయ్యే అవకాశాన్ని జారవిడవవద్దని కోరాను. ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షునిగా సభను నిర్వహించాలి. రాజ్యసభ అధ్యక్షుడు కుర్చీలో కూర్చొనివుంటే ప్రధానితో సహా అందరూ కింద ఉంటారు. రాజ్యసభ అధ్యక్షుడు కాకితో కబురుచేస్తే ప్రధానితో సహా ఏ మంత్రి అయినా, ఏ అధికారి అయినా స్వయంగా వెళ్ళి ఉపరాష్ట్రపతిని కలవాలి. అంతేకాని ఎవరివద్దకూ ఉపరాష్ట్రపతి వెళ్ళే పని ఉండదు అని నాతోపాటు అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషుల సూచనల మేరకు వెంకయ్య అప్పట్లో అంగీకరించారు. ఐదేళ్ళు ఉపరాష్ట్రపతిగా రాజ్యసభను సక్రమంగా నిర్వహించారు.

రాజ్యసభ అనేది ఎగువసభ. ఎగువసభగా ఉన్న రాజ్యసభ దిగువసభలో చోటుచేసుకొన్న వేడి, ఉద్రేకాన్ని తగ్గించటానికి ఉపయోగపడుతుంది. వేడిగా ఉండే టీని చల్లార్చటానికి సాసరు మాదిరిగా, దిగువసభ అయిన లోక్‌సభలో చోటుచేసుకొనే ఉద్రిక్తతను, వేడిని చల్లారుస్తుంది. లోక్‌సభకు పని ఒత్తిడి తగ్గించటానికి రాజ్యసభను ఏర్పాటు చేశారు. అనుభవజ్ఞులు, మేధావులను నామినేషన్ ద్వారా రాజ్యసభకు ఎంపికచేసే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. అంతేగాక ఆయా పార్టీల నిర్మాణంలో ప్రజారంగంలో సేవచేసిన వారికి అన్ని అర్హతలు ఉండి, అవకాశాలు రానివారి అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి రాజ్యసభలో అవకాశం కల్పించటం రివాజు. రాజ్యసభ అనేది కేవలం ఎగువసభే కాకుండా రాష్ట్రాల మండలి. ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను అది ప్రతిబింబిస్తుంది. ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించిన వెంకయ్య నాయుడు రాష్ట్రపతిగా ఎన్నిక కావాలని దేశ ప్రజలందరూ ఆశిస్తున్నారు.

# మన ప్రాచీన వైద్యాన్ని పునరుద్ధరించాలి

ప్రతి మనిషీ ఆరోగ్యం కోరుకుంటాడు. ఏ పని చేయాలన్నా ప్రాథమికంగా మనిషి ఆరోగ్యవంతుడై ఉండాలి. అందుకే అన్ని భాగ్యాల్లో కెల్లా ఆరోగ్యాన్ని మాత్రమే మహా భాగ్యం అన్నారు. అటువంటి ఆరోగ్యం సరిగా లేనప్పుడు చికిత్స తప్పనిసరి. ఇప్పుడంటే ఆధునిక అల్లోపతి వైద్య విధానం రాజ్యమేలు తోంది కానీ... అత్యంత ప్రాచీన కాలం నుంచీ ఇటీవలి కాలం వరకూ భారతదేశంలో ఆయుర్వేద వైద్య విధా నంలోనే చికిత్స అందించారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. అటువంటి మన దేశీయ వైద్య విధానానికి ఇవ్వాళ అంతగా ప్రాముఖ్యం లభించడంలేదు. ఆయుర్వేదమే కాదు... యునాని, హోమియో వైద్య విధానాలు సైతం చౌకగా ప్రజలకు చికిత్స అందించడానికి ఉపయోగపడు తున్నాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ విధానాల కన్నా అత్యంత ఖరీదైన అల్లోపతికే ప్రభు త్వాలు పెద్దపీట వేస్తున్నాయి. మిగతా మూడింటితో పోల్చినప్పుడు అల్లోపతి ఎక్కువ శాస్త్రీయమైనదని నమ్మడమే ఇందుకు కారణం కావచ్చు. అలాగే అల్లోపతి వైద్యవిధానంలో రోగ లక్షణాలు లేదా బాధ తొందరగా తగ్గుతుందనేది మరో కారణం. అలాగే పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు చేసి రోగులను బతికించే శాస్త్రీయ విధానంగానూ ప్రజలలో దానికి పేరున్నమాటా నిజం.చరకుడు, సుశ్రుతుని కాలం నుండి కూడా ఆయుర్వేద వైద్యం భారత ఉప ఖండంలో వ్యాపించి ఉంది. ఆయుర్వేదంలోనూ అనేక ఛేదనాల (అంగాలను తొల గించడం) రూపంలో శస్త్ర చికిత్సలు జరిగేవి. రాచ పుండ్లు (కేన్సర్లు), పక్షవాతానికీ, అనేక దీర్ఘకాలిక వ్యాధులకూ, వ్రణాలకూ అద్భుతమైన చికిత్సలు జరిగేవి. అడవులూ, పొలాలూ, పెరడులూ, వంటిళ్లూ... ఎక్కడ చూసినా ఆయుర్వేదానికి అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేవి. అయితే అల్లోపతి విధానం అనేక కారణాలవల్ల ప్రజల్లో ఆదరణ పొంద డంతో మన దేశీయ వైద్యం క్రమంగా పడకేసింది. అలాగే గత రెండు మూడు దశాబ్దాలుగా హోమియో వైద్య విధానం అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో భారత్‌లోనూ విస్తరిస్తోంది. ముఖ్యంగా ఈ హోమియో వైద్య విధానంలో వ్యక్తి శారీరక ధర్మాలను అంచనా వేసి వైద్యులు మందులను ఇస్తారు. అల్లోపతి వైద్యంతో పోల్చుకున్నపుడు ఖర్చు కూడా తక్కువ అవుతుంది. మొండి రోగాలను నయం చేయగలిగిన శక్తి హోమియోపతికి ఉన్నదని నమ్మకం కూడా ఇటీవల ప్రజల్లో పెరిగిపోవడంతో హోమియో వైద్యానికి గిరాకీ కూడా గణ నీయంగానే పెరుగుతున్నది. అయితే ప్రభుత్వపరంగా హోమియో, ఆయుర్వేద, యునాని



వైద్యవిధానాలకు ప్రోత్సాహం అల్లోపతితో పోల్చి చూసినప్పుడు తక్కువగానే ఉందని చెప్పక తప్పదు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా మన ప్రాచీన వైద్య విధానాల ద్వారా ప్రజలకు చౌకగా చికిత్స అందించడానికి కృషి చేస్తాయని ఆశిద్దాం. ఇప్పటికే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్' ద్వారా మన సంప్రదాయ వైద్యవిధానాలను ప్రజలకు చేరువ చేస్తోంది. మన రెండు తెలుగు రాష్ట్రాలూ అనేక ఆయుర్వేద కళాశాలలూ, వైద్యశాలలూ నెలకొల్పు తుండటం గమనార్హం. కాకపోతే అల్లోపతి వైద్య కళాశాలలు, ఆస్పత్రుల సంఖ్యతో పోల్చుకుంటే మిగిలిన వైద్య విధానాలకు చెందిన కాలేజీలు, వైద్యశాలలూ తక్కువ అనేది సుస్పష్టం. ముఖ్యంగా వ్యాధి మొదటి, రెండో దశల్లో ఉన్నప్పుడు అల్లోపతి డాక్టర్లకన్నా ఆయుర్వేద, హోమియో వైద్యుల దగ్గరకు వెళ్లడం వల్ల ప్రజలకు తక్కువ ఖర్చుతో సులువైన వైద్యం అందుతుంది. అందుకే ప్రాథమిక, మాధ్యమిక స్థాయిల్లో తప్పనిసరిగా ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## దేశ సేవలో పాలు పంచుకునే అదృష్టం: మాజీ ఎన్.సి.సి అధికారి మేజర్ తోట రోశయ్య





చీరాల, జూన్ 19, ప్రజాపాలన : రిపబ్లిక్ డే వేడుకలలో పాల్గొనే, సదవకాశం, దేశ సేవలో పాలుపంచుకునే అదృష్టం, కేవలం ఎన్.సి.సి. క్యాడెట్ లకు మాత్రమే ఉందని, వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. కళాశాల మాజీ ఎన్. సి.సి. అధికారి మేజర్ తోట రోశయ్య అన్నారు. 23(ఎ) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ ఆధ్వర్యంలో, జరుగుతున్న ఎన్ సి సి క్యాడెట్ల శిక్షణ శిబిరంలో ముఖ్య అతిదిగా హాజరై ఎన్సిసి వలన కలిగే ప్రయోజనాలు, శిక్షణ ఉద్దేశాలను వివరించారు. స్థానిక వి.ఆర్.ఎస్.అండ్ వై.ఆర్.ఎన్. కళాశాలలో ఈ నెల 15వ తేదీ నుండి ఎన్.సి.సి. క్యాడెట్ లకు ప్రారంభమైన శిక్షణ 24వ తేదీ తో ముగియనుంది. ఈ క్యాంపు లో ముఖ్యంగా ఎన్. సి.సి. క్యాడె ట్స్ కొరకు, తల్ సైనిక్(టి ఎస్. సి.), రిపబ్లిక్ డే క్యాంపు(ఆర్. డి. సి.) పాల్గొనే క్యాడెట్స్ ను ఎంపిక చేసే శిక్షణను ఇస్తున్నారు. పలు అంశాలపై శిక్షణ, టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ రాష్ట్ర కార్యాలయం నుండి ఇన్స్ట్రక్టర్ ఆఫ్ జనరల్ డ్యూటీ అరుణోదయ ద్వివేది ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా కాపాడే విధానాలు వహించారు. చీరాల ఏరియా వైద్యశాలకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి బంగారు వెన్నెల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. 108 అత్యవసర సేవల పై, ఎన్ సి సి క్యాడెట్స్ కు, ఈ.ఎం.టి. కే సూర్య భాస్కర రావు అవగాహన కల్పించారు. అగ్నిమాపక విపత్తులపై చీరాల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు అవగాహన కల్పించారు. పలు అంశాలపై, సందేశాత్మకంగా క్యాంపు లో పాల్గొన్న 584 మంది,ఎన్ సి సి క్యాడెట్స్ కు వివిధ అంశాలపై స్ఫూర్తిదాయకమైన శిక్షణ కొనసాగుతోంది. క్యాంపు కమాండెంట్ కల్నల్ సునీల్ గౌతమ్ పర్యవేక్షణలో, జరుగుతున్న ఆయా శిక్షణ కార్యక్రమాలలో, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ శర్మ, క్యాంప్ ఎడ్జెటంట్ మేజర్ బోయిన రామకృష్ణంరాజు, సుబేదార్ మేజర్ తాలిబ్ హుస్సేన్, ట్రైనింగ్ ఆఫీసర్ వై.అంజిరెడ్డి, కెప్టెన్ పీ.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, బి. బాపయ్య శెట్టి, పి.సురేష్, సిహెచ్.సుబ్బారావు, టి.అంకరాజు, బిహెచ్ఎం.డిల్లేశ్వరరావు, వైకుంఠరావు, పిఐ.స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు పై ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యను పిరికిపంద చర్యగా అభివర్ణించిన టిడిపి రాష్ట ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ




గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్ 19 :ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు మినీ మహానాడు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు ఈ ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఆయన నివాసం ఉండే ప్రాంతం లోని గోడలను ఇరిగేషన్ సంబంధించిన కాలువ మీద ఉందని అర్ధరాత్రి కుటుంబ సభ్యులందరూ లోపల నిద్రిస్తుండగా తలుపులకు గడియలు పెట్టి తొలగించడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. నిజంగా ఆ స్థలం ఇరిగేషన్ సంబంధించింది అయితే ప్రణాళిక ప్రకారం నోటీసులిచ్చి పదిహేను రోజులు గడువు పెట్టి తొలగించాలి కానీ అర్ధరాత్రి తొలగించడం పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈనాడులో వచ్చిన కథనాన్ని చూపించి సొంతానికి సంతర్పణ అనే శీర్షికలో వైకాపా జిల్లా కార్యాలయాలకు జిల్లా కేంద్రాలలో కోట్ల విలువైన భూములు వివిధ శాఖల నుంచి కేటాయింపు లు చేసి సొంతం చేసుకోవటం ఎంత వరకు సమంజసమని ఆయన ఎద్దేవా చేశారు. మీరు నిజంగా నిజాయితీగా పరిపాలన చేస్తున్నారు అని నిరూపించుకోవాలి అంటే గోకవరం లో ఇరిగేషన్ కాలమున ఆక్రమించుకుని లాడ్జి నిర్మాణం చేసిన మీ వైసీపీ నాయకుడి పై చర్యలు తీసుకుని లాడ్జి ను తొలగించి మీ నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మంతెన నీలాద్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శక పాలనందిచేందుకే గ్రామ సచివాలయాలు: ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



కోమలి (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : ప్రభుత్వ సేవలు మరింత సులభమైన పద్ధతిలో ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను ప్రారంభించారని ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు.పిట్టలవానిపాలెం మండల పరిధిలోని కోమలి గ్రామ సచివాలయాన్ని ఆదివారం ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలనందిచేందుకే సిఎం జగన్ గ్రామ సచివాలయ



– వాలంటరీ వ్యవస్థలను రూపొందించారన్నారు.సచివాలయ సిబ్బంది – వాలంటీర్లు కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ప్రజలు తమ సమస్యలు ఏవైనా ఉంటే మండల కార్యాలయాలకు వెళ్లకుండా తమ పరిధిలోని గ్రామ సచివాలయాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని కోన రఘుపతి సూచించారు.అనంతరం మండలంలోని కోమలి గ్రామంలో నిర్వహించిన గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోన రఘుపతి పాల్గొని ఇంటి ఇంటికి తిరిగి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి, కన్వీనర్ షేకే బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్,గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, మండల సర్పంచులు,జెడ్పిటిసి, ఎంపీటీసీ లు,వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం... ప్రముఖ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు



చీరాల, జూన్ 19, ప్రజాపాలన : రోటరీ క్లబ్ చీరాల సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు దోగుపర్తి వెంకటసురేష్, పోలుదాసు రామకృష్ణలు, కార్యవర్గసభ్యుల



పనితీరు ప్రశంసనీయమని, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల మరియు ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ వెంకట లక్ష్మీ నేత్రాలయం, కారంచేడు వారి సౌజన్యంతో, ఉచిత మెగా కంటి వైద్యపరీక్షాశిబిరం రోటరీ సామాజిక భవనం నందు, ముఖ్యఅతిధిగా హాజరైన ప్రముఖవైద్యులు, డాక్టర్.గోరంట్ల సుబ్బారావు ప్రారంభించారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.హాజరైనకంటి సమస్యలు ఉన్నవారు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, రోటరీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.కంటి సమస్యలు ఉన్నవారు 260 మంది పాల్గొన్నారు.క్యాటరాక్ట్ సర్జరీ 90 మందికి అవసరమని, నిర్ధారించడం జరిగిందని,రోజుకు 15 మంది చొప్పున సర్జరీ కారంచేడులో చేస్తారని వివరించారు. గోలి నానోజిరావు ఐ.ఓ.సి డీలర్స్ మేనేజింగ్ పార్ట్నర్ గోలి మల్లిఖార్జునుడు, పోలిశెట్టి ప్రేమకుమార్, వేణు గోపాల్(పోలిశెట్టి సుబ్బారాయుడు చారిటీస్), అభిరుచి రెస్టారెంట్ వారిఆర్థిక సహకారంతో, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, శ్రీరాం రమేష్ బాబు,గోలి మల్లిఖార్జునుడు, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, వేణుగోపాల్,అభిరుచి శ్రీనివాసరావు, నీరుకట్టు హరి నారాయణ, శ్రీనివాసబాబు, డాక్టర్.బాబూరావు,గుర్రం రాఘవరావు, జి.వై.ప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, ముద్దన రఘుకుమార్,బి.హేమంత్ కుమార్, డాక్టర్.శ్రీనివాసరావు, రొటేరియన్స్, హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించండి: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, జూన్ 19, ప్రజాపాలన : నియోజకవర్గ పరిధిలో, అభి వృద్ధి పనుల పై అధికారులు దృష్టి సారించాలని, పెండింగ్ లేకుండా అన్నింటిని వేగవంతం గా పూర్తిచేయాలని, చీరాల శాసనసభ్యులు కరణం బల రామకృష్ణమూర్తి, ఆయా శాఖ ల అధికారులను ఆదేశించారు. చీరాల మున్సిపల్ సమావేశ మందిరంలో,చీరాల నియోజక వర్గ పరిధిలోని, ఆయా శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొ న్నారు. ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జరగాల్సిన అభివృద్ధి పనులు, భవిష్యత్ కార్యాచరణ పై,సమీక్ష నిర్వహించారు.కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్, మాజీ మంత్రి వర్యులు పాలేటి రామారావు, మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్



కమీషనర్ మల్లేశ్వరరావు, తహశీల్ధార్ సంధ్యశ్రీ, ఎంపీడీఓ లు సాంబశివరావు, నేతాజీ లు, ఈఎల్ఈ.ఈఈ సూర్యప్రకాశరావు,ఏ.డి.ఏ. శ్రీనివాసరావు,మున్సిపల్ డి. ఈ.ఏసయ్య, పి ఆర్.డి.ఇ. శేషయ్య ,ఏ ఈ లు, ఆర్ డబ్ల్యూ ఎస్.డి.ఇ.వేణు,ఆర్ అండ్ బి. డి.ఈ.నరసింహులు, ఐడీసీ ఈఈ వేణుగోపాల్,హౌసింగ్ డి.ఇ.మాధవరావు,వైస్ ఛైర్మన్ జైసన్ బాబు, డ్రైనేజ్ ఏ.ఈ.అశోక్ అధికారులు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరికి సేవ చేయాలనుకుంటున్న ఆలోచన గొప్పది

**నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు**
**స్వగ్రామం పెదనందిపాడులో ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలుకి అపూర్వ స్వాగతం**
**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎంపీ లావు**



గుంటూరు.జూన్ 18.(ప్రజాపాలన ప్రతినిధి): ఎన్ని స్థానాలు అధిరోహించిన మన సొంత ఊరికి ఎంతో కొంత సేవ చేయడం అనేది గొప్ప తలంపు అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. పెదనందిపాడు గ్రామానికి చెందిన నూతి బాపయ్య చౌదరి విదేశాల్లో స్థిరపడి..తాజాగా ' ఉత్తర అమెరికా తెలుగు సంఘం (%చీూ%) కు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వారు సొంత ఊరికి సేవ చేయాలన్న ఆలోచనతో నేడు... పెదనందిపాడు లోని ఆర్ట్స్ %ఓ% సైన్స్ కాలేజీ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. శంకర కంటి ఆస్పత్రి, రోటరీ క్లబ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్ కు 1000 మంది బాధితులు హాజరయ్యారు. ఈ క్యాంప్ ను ఎంపీ సందర్శించారు. ఎంపీ మాట్లాడుతూ.. ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయం. పెదనందిపాడు చుట్టు పక్కల ఉన్న అన్ని గ్రామాల్లో ఎక్కువగా క్యాంప్ లు జరిగేలా చొరవ చూపుతామన్నారు. అలాగే ప్రజలు అడిగిన విధంగా చెరువులు బాగుచేయించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. కళాశాల లోని పలు అభివృద్ధి అంశాలను తన దృష్టికి తీసుకు రాగా.. తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు.

## బలమైన బీసీ నేతలే లక్ష్యంగా జగన్ రెడ్డి అక్రమ కేసులు, అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారు



పల్నాడు జిల్లా .జూన్ 19.(ప్రజాపాలన ప్రతినిధి) : మినీమహానాడు వేదికగా. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినందుకే అయ్యన్న ఇంటిపై చీకటి దాడులు చేయించారు. అయ్యన్న ప్రశ్నల్లో ఏ ఒక్కదానికీ జగన్ సమాధానం చెప్పే పరిస్థితుల్లో లేరని పల్నాడు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విమర్శించారు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. దర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఆక్రమణలంటూ కట్టుకథలు అల్లుతున్న అధికారులకు ఉదయం పూట నోటీసులు ఇవ్వడం చేతకాదా అర్థరాత్రి ముసుగులేసుకుని గోడదూకి నోటీసులు విసిరేసి జేసీబీతో గోడని కూలగొట్టాల్సిన అవసరం ఏమొచ్చింది. చంద్రబాబుగారి ఉత్తరాంధ్ర పర్యటనతో బీసీలంతా టీడీపీ వెంటే ఉన్నారని స్పష్టమవడంతో కక్షకట్టి అయ్యన్న పాత్రుడి ఇంటిపై జేసీబీతో దాడి చేశారని అన్నారు బీసీలంటే జగన్ కు ఎందుకంత చులకనా ఆయనపై అక్రమ కేసులు పెట్టారు, ప్రజా ప్రవాహం చూసి తట్టుకోలేక అయ్యన్న ఇంటిపై పడ్డారని, కక్షసాధింపుచర్యలకు పాల్పడిన ఏ వైసీపీ నేతను రాష్ట్రంలో తిరగనివ్వమన్నారు. వైసీపీ నేతలు ప్రచారానికి పోలీసులు ఎందుకు రక్షణ కల్పిస్తున్నారు? పోలీసులు తమ ఆత్మాభిమానాన్ని జగన్ దగ్గర తాకట్టు పెట్టారు. ఇళ్లు కూల్చడం, అక్రమ కేసులు పెట్టి జైళ్ల పాల్జేయడమేనా పాలనంటే? చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటన ముగియగానే కక్షసాధింపుకు దిగుతారా? జగన్ రెడ్డి సైకోయిజం పరాకాష్టకు చేరింది.మీ అక్రమ కేసులు, అరాచకాలతో మాలో కూడా ఓర్పు నశించిపోతోంది. ఇష్టానుసారం రౌడీ రాజ్యం సాగిస్తామంటే చూస్తూ ఊరుకోం. అయ్యన్నపాత్రుడికి మద్దతుగా ఉంటాము అని తెలియజేసినారు.

## ఉచిత సంగీత శిక్షణా తరగతులు ప్రారంభం



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) : రావులపాలెం శ్రీసత్యసాయి సేవాకేంద్రం నందు వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా సంగీతం మాష్టారు శ్రీమతి సత్తి సాయిగీత గారి ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత సంగీత శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. ఈ శిక్షణాతరగతులు 20రోజులు పాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపినారు.ఈ శిక్షణా తరగతుల్లో సంగీతప్రధానమైన పాటలు అనగా అన్నమాచార్య కీర్తనలు,శ్రీరామదాసు కీర్తనలు,శ్రీపురందరదాసు కీర్తనలు,శ్రీత్యాగరాజస్వామి కీర్తనలు మొదలగు పాటలు నేర్పిస్తారు. మొదటిరోజు ఈ కార్యక్రమంలో సుమారు 40మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## చందోలులో బాదుడే బాదుడు కార్యక్రమం




చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజపాలన) : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు తప్ప వారికి మంచి చేసింది ఏమీ లేదని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర విమర్శించారు.ఆదివారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు, గ్యాస్ ,పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా పేదలపై పన్నుల భారాలు మోపడం సరికాదని తక్షణమే ఆ పన్నులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను మోసగించినట్లు ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనాలోచిత పాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసిపి పాలనపట్ల ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు.వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ యండి అబ్జాల్, బాపట్ల పార్లమెంటు మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఖాసీం, మైనార్టీ సెల్ కార్యదర్శి జూనెద్, చందోలు గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్,మండల టిడిపి మాజీ అధ్యక్షులు సాంబమూర్తి రాజు, పల్లం సరోజిని,మండలం నాయకులు మీరా,మౌలాలి, సుబ్బారెడ్డి, మండల కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంసబ్ డివిజన్ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

మచిలీపట్నం : జూన్ 19, ప్రజాపాలన :శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని మచిలీపట్నం పట్టణము మరియు గ్రామీణం, పెడన, గూడూరు, బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ది. 18.06.2022 నుండి ది. 18.07.2022 వరకు అమలులో ఉన్నది. గనుక పోలీసు వారి అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, ఉత్సవ ఊరేగింపులు మొదలైనవి నిర్వహించిన యెడల, ఏర్పాటు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోనబడును. ఒకవేళ ఎవరైనా సభలు, సమావేశాలు గాని నిర్వహించు కొనవలెనంటే ముందస్తుగా పోలీసు వారి అనుమతి తప్పనిసరి. కావున పోలీసు వారి ఆదేశాలు అనుసరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాము.

# ఆంధ్రులు ధీరులు అని నిరూపించిన మహామనిషి పొట్టి శ్రీరాములు

## పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా మా ప్రభుత్వం నడుస్తోంది
## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
## చిలకలూరిపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ




చిలకలూరిపేట: 19-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) :ఒక లక్ష్యం కోసం ప్రాణ త్యాగం చేసి... ఆంధ్రులు అనుకున్నది సాధించేందుకు ఏదైనా చేయగలరని ఈ దేశానికి చాటిచెప్పిన మహా వ్యక్తి పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఆదివారం పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి మంత్రి విడదల రజిని,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాలి గిరి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చిలకలూరిపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహం లేని లోటు ఉందని, ఇన్నాళ్లకు ఈ లోటు తీర్చగలిగామని చెప్పారు. కౌన్సిల్ ఆమోదం పొందిన అతి తక్కువ కాలంలోనే ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయగలిగారని, కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. పొట్టి శ్రీరాములు ఉద్యమానికి ముందు ఆంధ్రులను ఆరంభశూరులంటూ ఎద్దేవా చేసేవారని, ఆ మహనీయుడి వీరోచిత పోరాటం తరువాత తెలుగువారిపై ఉన్న ఈ అపవాదు తొలిగిపోయిందని చెప్పారు. ఏదైనా సాధించాలని పట్టు పడితే ప్రాణత్యాగానికైనా సిద్ధపడతారని, తెలుగువారు ధీరులని పొట్టి శ్రీరాములు చాటిచెప్పారని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఈ దేశానికి చాటిన మహా మనిషి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. సమసమాజం కోసం పొట్టి శ్రీరాములుగారు పోరాడారని, ఇప్పుడు జగనన్న కూడా అదే స్ఫూర్తితో సమసమాజం దిశగా అడుగులు వేస్తున్నారు. పేదల కళ్లల్లో ఆనందం చూడాలని పొట్టి శ్రీరాములు కలలు కన్నారని, అదే దిశగా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేదలను మన జగనన్న ఆదుకుంటున్నారని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదశలా పొట్టి శ్రీరాములుగారు చాటారని, గొప్ప గొప్ప సంక్షేమ పథకాలను అందించడం ద్వారా మనందరి ఆత్మగౌరవాన్ని జగనన్న నిలబెడుతున్నారని పేర్కొన్నారు. జగనన్నకు ప్రజలందరి మద్దతు పరిపూర్ణంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోవిందరావు,తహశీల్దార్ సుజాత, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,వైస్ చైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు,వలేటి వెంకటేశ్వర రావు, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు,కోడె సుధారాణి,ఎంపీపీ దేవినేని శంకరరావు,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్,నాదెండ్ల అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూనల సుబ్రహ్మణ్యం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్న,అమరజీవి పొట్టి శ్రీరాములు ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్, కో ఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్,బక్షు మేస్త్రి, ఆర్యవైశ్య నాయకులు పొట్టి శ్రీరాములు, కొప్పురావూరి పటేల్,దాచేపల్లి నాగేశ్వరరావు,కొత్తూరి ప్రదీప్,ఆలపాటి వెంకటరావు,గట్ట రమేష్,కె.వి.యస్.కృష్ణుడు,మాజేటి వెంకటేశ్వర్లు,కోట ప్రతాప్,చిలకల రామలింగేశ్వరరావు,అలవాల గోపాలకృష్ణమూర్తి,మురికిపూడి ప్రసాద్,నాగేంద్రం,నాయుడు శివ,చేబ్రోలు నారాయణ, నాగేశ్వరరావు,గ్రంధి సాంబశివ రావు,చిలకల చంద్రశేఖర్,పెన్నా సాంబశివరావు,సురేష్,గట్ట హేమ,రావిక్రింది సాంబశివరావు,శ్రీరామూర్తి,దర్శి వెంకట సుబ్బారావు,కొలిశెట్టి గురవయ్య, వెల్లంపల్లి రవి శంకర్,పొట్టి రత్నబాబు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 20 నుండి శ్రీసుందరరాజ స్వామి వార్షిక అవతార మహోత్సవాలు



తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు జూన్ 20 నుండి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం శ్రీ సుందరరాజస్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహిస్తారు. జూన్ 20, 21, 22వ తేదీలలో మధ్యాహ్నం 2 నుండి 3.30 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖమండపములో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సుందరరాజస్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.15 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారి ముఖమండపంలో ఊంజల్ సేవ జరుగుతుంది. జూన్ 20వ తేదీ రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీసుందరరాజస్వామివారు పెద్దశేష వాహనం, 21వ తేదీ రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు హనుమంత వాహనం, 22వ తేదీ రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు గరుడ వాహనంపైన, ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా జూన్ 20 నుండి 22వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఊంజలసేవను రద్దు చేశారు.

# మంగళగిరి కోసం పక్కా ప్లాన్




గుంటూరు, జూన్ 18, :గుంటూరు జిల్లా మంగళగిరి. 2014 నుంచి మంగళగిరి రాష్ట్రంలో కీలక నియోజకవర్గంగా మారిపోయింది. సీఎం జగన్‌తోపాటు విపక్షనేత చంద్రబాబు కూడా ఇదే నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారు. అందుకే మంగళగిరిపై పట్టుకోసం రెండు పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకెళ్తుంటాయి. 2019లో మంగళగిరి నుంచి నారా లోకేష్ పోటీ చెయ్యడంతో చాలా హైప్ వచ్చింది. ఆ ఎన్నికల్లో లోకేష్ ఓడిపోవడం.. ఆళ్ల రామకృష్ణారెడ్డి వరసగా గెలవడం పెద్ద చర్చకే దారితీసింది. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఇక్కడి నుంచే పోటీ చేస్తానంటున్నారు లోకేష్. ఈక్రమంలో మంగళగిరిలో మరింత పట్టు బిగించేందుకు వైసీపీ వేస్తున్న ఎత్తుగడలు రాజకీయంగా ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ వ్యూహం చుట్టూనే చర్చ సాగుతోంది.మంగళగిరిలో పద్మశాలీ సామాజికవర్గం ఓటర్లు సుమారు 50వేల వరకూ ఉన్నారు. వీరంతా ఎటు మొగ్గు చూపితే వారికే గెలుపు అవకాశాలు ఎక్కువ. గత రెండు ఎన్నికల్లో గెలిచిన ఆర్కేకు మంగళగిరి టౌన్ మైనస్ అయ్యింది. రెండుసార్లూ ఆయనకు మెజారిటీ రాలేదు. తాడేపల్లి మండలంలో రెడ్డి సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండడంతో.. మంగళగిరి టౌన్‌లో ఎదురైన మైనస్‌ను అలా భర్తీ చేసుకుంటూ వచ్చారు. ఈసారి వైసీపీ ప్లాన్ మార్చిందని టాక్. మంగళగిరిలో ఉన్న బీసీ నేతలందరినీ క్యాప్చర్ చెయ్యాలని మాస్టర్ ప్లాన్ వేసింది. అందులో భాగంగానే పద్మశాలీ నేతగా ఉన్న చిల్లపల్లి మోహన్‌రావుకు ఆప్కో ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. తెలుగుదేశానికి రాజీనామా చేసిన వైసీపీలో చేరకముందే మాజీ మంత్రి మురుగుడు హనుమంతరావుకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది వైసీపీ. మంగళగిరి పట్టణ అధ్యక్ష పదవి కూడా చేనేత సామాజికవర్గానికి చెందిన మునగాల మల్లేశ్వరావుకు ఇచ్చారు. ఆయన భార్య భాగ్యలక్ష్మిని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి వరించింది. మంగళగిరి యార్డు చరిత్రలో ఇప్పటివరకూ చేనేతలకు ఛైర్మన్ పదవి ఇవ్వలేదు. మొదటిసారిగా ఆ పదవిని చేనేతలకు కట్టబెట్టి ఆ సామాజికవర్గాన్ని ఆకర్షించే ఎత్తుగడ వేసింది.ఇంతటితో ఆగకుండా చేనేత సామాజికవర్గం ఓటర్లను పూర్తిస్థాయిలో తమవైపు తిప్పుకునేందుకు మరిన్ని పదవులు ఇవ్వాలని భావిస్తున్నట్లు మంగళగిరిలో ప్రచారం జరుగుతుంది. మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కాండ్రు కమలకు కీలక పదవి ఇవ్వబోతున్నారట. తాడేపల్లి-మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు కమలను మేయర్‌ను చేస్తారని అనుకుంటున్నారు. కమల బరిలో ఉంటే గెలుపు ఈజీ అనే లెక్కలు వేస్తున్నారట. మురుగుడు హనుమంతరావుకు కాండ్రు కమల వియ్యపురాలు. హనుమంతరావు గతంలో మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాండ్రు కమల కూడా మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్, మంగళగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. చేనేత సామాజికవర్గానికి చెందిన ఇద్దరు నేతలకు ఆ సామాజికవర్గంలో మంచి పట్టుంది. అందుకే ఇద్దరికీ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆ సామాజికవర్గం మొత్తం వైసీపీకి అండగా ఉంటుందనేది అధిష్టానం ఆలోచన. అంతేకాదు ఎన్నికల సమయానికి టీడీపీలో ఉన్న చేనేత సామాజికవర్గానికి చెందిన కీలక నేతను కూడా వైసీపీలోకి తీసుకొచ్చే ప్రయత్నాల్లో వైసీపీ నేతలు బిజీగా ఉన్నారట. మరి.. ఈ వ్యూహం అధికారపార్టీకి ఏ మేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

# ఆదిరెడ్డి భవానీకి..ఇంటి పోరు

రాజమండ్రి, జూన్ 18,:ఏపీలో రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గాల్లో రాజమండ్రి ఒకటి. ఇక్కడి రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా ఉండటమే దానికి కారణం. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లు గడువు ఉన్నా.. ఇప్పటి నుంచి పావులు కదుపుతున్న నేతలు ఎక్కువే. ప్రస్తుతం రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా టీడీపీకి చెందిన ఆదిరెడ్డి భవానీ ఉన్నారు. ఆమె దివంగత టీడీపీ నేత ఎర్రన్నాయుడు కుమార్తె. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కోడలు. 2019 ఎన్నికల్లో వైసీపీ గాలిలో రాజమండ్రి అర్బన్, రూరల్ ఓటర్లు టీడీపీకే పట్టం కట్టారు. అర్బన్‌లో భవాని నెగ్గితే.. రూరల్‌లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి గెలిచారు. దీంతో మూడేళ్లుగా ఇక్కడి రాజకీయాలు ఆసక్తిగా ఉంటున్నాయి. ఇంతలో అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని చేసిన ప్రకటన సంచలనంగా మారింది.ఎన్నికల్లో రాజమండ్రి అర్బన్ నుంచి తన భర్త శ్రీనివాసు పోటీ చేస్తారని చెప్పారు ఎమ్మెల్యే భవాని. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఆసక్తి లేదన్నది ఆమె మాట. వాస్తవానికి 2019లోనూ చివరి నిమిషంలో తనను టీడీపీ అధిష్ఠానం పోటీ చేయిందనీ చెప్పుకొచ్చిన ఆమె.. వచ్చే ఎన్నికల్లో మాత్రం ఆదిరెడ్డి శ్రీనివాస్ తనకంటే భారీ మెజారిటీతో గెలుస్తారని వెల్లడించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వాసుయేనని చెప్పడంపై కేడర్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తోందట. అధిష్ఠానం నుంచి వచ్చిన సంకేతాల ఆధారంగా ప్రకటన చేశారా? లేక సొంత స్టేట్‌మెంటా అనేది చర్చగా మారింది.వాస్తవానికి ఆదిరెడ్డి కుటుంబంలో శ్రీనివాస్ మినహా మిగిలిన కుటుంబ సభ్యులంతా రాజకీయంగా పదవులు అనుభవించినవాళ్లే. వాసు తండ్రి అప్పారావు ఎమ్మెల్సీగా, తల్లి వీరరాఘవమ్మ రాజమండ్రి మేయర్‌గా పనిచేశారు. వాసు భార్య భవాని ఎమ్మెల్యే. 2019లో వాసునే టీడీపీ టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంది. కానీ.. భవానీకి టికెట్ ఇచ్చింది పార్టీ. అందుకే వచ్చే ఎన్నికల్లో వాసును బరిలో దించి ఎమ్మెల్యేగా చేయాలని ఆదిరెడ్డి కుటుంబం గట్టిగా ప్రయత్నాలు చేస్తోందట.రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఈసారి అర్బన్ నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నారట. ఆయన ఇప్పటికే కర్చీఫ్ వేసుకుని కూర్చున్నారు. పైగా ఆదిరెడ్డి కుటుంబంతో ఆయనకు పడటం లేదు. రాజమండ్రి రూరల్ నుంచి రెండుసార్లు. రాజమండ్రి అర్బన్ నుంచి నాలుగుసార్లు గెలిచారు బుచ్చయ్య చౌదరి. సిటీని వదిలేసి తప్పు చేశానన్న ఫీలింగ్‌లో ఆయన ఉన్నారట. పైగా అర్బన్‌లో అనుచరగణం ఉండటంతో రాజమండ్రిపై గట్టి ఆశలే పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం గ్రహించే భవాని ముందుగానే ప్రకటన చేశారా? అనేది డౌట్.ఆ మధ్య ఆదిరెడ్డి శ్రీనివాసు రాజమండ్రి లోక్‌సభకు పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ.. ఆయన మాత్రం అసెంబ్లీకే బరిలో ఉంటానని అనుచరులకు చెబుతూ వచ్చారు. ఈ క్రమంలో రాజమండ్రిలో పట్టు నిలుపుకొనేందుకు ఆదిరెడ్డి కుటుంబం చేయని ప్రయత్నం లేదు. ఆదిరెడ్డి, గోరంట్ల వర్గాల మధ్య నిత్యం గొడవలు కామనైపోయాయి. ఇలాంటి తరుణంలో టీడీపీ అధిష్ఠానం ఏం చేస్తున్నది ప్రస్తుతం ఆసక్తి కలిగిస్తోంది.

# ఏపీలో హై అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అదేవిధంగా ప్రతి జిల్లాలోనూ అక్కడి ప్రధాన రైల్వే స్టేషన్లన్నీ పోలీసు వలయంలోకి వెళ్ళిపోయాయి. ఇదే సమయంలో నిజమైన ప్రయాణీకులకు ఏవిధమైన ఆటకంగాలు కలుకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏపీలో ప్రధానమైన విశాఖ, విజయవాడ, తిరుపతి, గుంటూరు తదితర రైల్వేస్టేషన్ల వద్ద అదనపు పోలీసు బలగాలు మోహరించాయి. ఇక విశాఖ పట్నం రైల్వేస్టేషన్ వద్ద పోలీసు కమిషనర్ శ్రీకాంత్ స్వయంగా పరిశీలించి భద్రతా చర్యలకు సంబంధించి బలగాలకు దిశానిర్ధేశం చేశారు. అయితే ఆందోళనకారుల తాకిడి ఉంటుందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖ రైల్వేస్టేషన్‌ను కొన్ని గంటలపాటు మూసివేశారు. ప్రతి నిముషం అక్కడి పరిస్థితిని అంచనా వేసుకుంటూ తిరిగి మరలా స్టేషన్ తెరిచి సేవలను పునరుద్ధరించారు. 200కుపైగా సిఆర్‌పిఎఫ్ దళాలు విశాఖపట్నంలో అదనపుంగా మోహరించాయి. కాగా రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అలజడి రేగింది. పలుచోట్ల ఆందోళనకారులు హద్దు దాటే ప్రయత్నం చేయడంతో ఎక్కడికక్కడ పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి. ఇక వామపక్ష నేతలను ముందుగానే శుక్రవారం అర్ధరాత్రి నుంచి విజయవాడలో అదుపులోకి తీసుకుని శనివారం కూడా తమ ఆధీనంలోనే ఉంచుకున్నారు. మరోవైపు గుంటూరులో అలజడి రేగింది. రైల్వేస్టేషన్ వైపు ఆర్మీ అభ్యర్థులు దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో కొత్తపేట పోలీస్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద అదనపు బలగాలతో కట్టుదిట్టమైన భ్రదతా ఏర్పాట్లు చేసిన పోలీసులు 20 మంది ఆర్మీ అభ్యర్థులను అరెస్టు చేశారు. ఇక ప్రధానమై విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద అసాధారణ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు కమిషనర్ కాంతి రానా టాటా స్వయంగా పలుమార్లు స్టేషన్ వద్దకు వచ్చి పరిస్థితి సమీక్షించారు. పరిసర ప్రాంతాలు, రైల్వేట్రాక్‌ల వెంబడి అదనపు బలగాలు గస్తీ నిర్వహించాయి. విజయవాడ స్టేషన్ వద్ద అదనంగా 300 మంది పోలీసులు మోహరించి టిక్కెట్ ఉంటేనే స్టేషన్‌లోపలికి అనుమతించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్తుల వద్ద అదనపు బందోబస్తు, కట్టుదిట్ట భద్రతా చర్యలు చేపట్టారు. నంధ్యాల, అనకాపల్లి రైల్వే స్టేషన్లలో ఎస్పీలు స్వయంగా బందోబస్తు విధులు నిర్వహించారు. అల్లర్లకు పాల్పడే ఆస్కారమున్న వ్యక్తులు, రౌడీషీటర్లను ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కడపలో విద్యార్థి యువజన సంఘాలు కలెక్టరేట్ ముట్టడికి యత్నించగా పోలీసు బలగాలు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నాయి. మరోవైపు ఎస్పీ కడప రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. తిరుపతిలో జిల్లా వ్యాప్తంగా బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ పరమేశ్వరరెడ్డి ప్రత్యేక బలగాలతో పటిష్ట భ్రదతా చర్యలు చేపట్టారు. బాపట్ల ఎస్పీ జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు ప్రధానంగా వాట్సాప్ సమాచారంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితుల కదలికలపై దృష్టి సారించారు. మరోవైపు డీజీపీ కెవి రాజేంద్రనాథ్ రెడ్డి జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో నిత్యం సమీక్ష జరుపుతూ శాంతి భద్రతలపై ఆరా తీస్తున్నారు. ప్రజా జీవనానికి భగం కలుగకుండానే మరోవైపు అసాంఘిక శక్తులు రెచ్చిపోకుండా కట్టడి చేసే చర్యలపై సీరియస్‌గా ఆదేశాలు జారీ చేశారు.

**ఏపీలో దొరికిన సికింద్రాబాద్ విధ్వంసం సూత్రధారీ**

ఇదిలావుండగా.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు సూత్రధారిగా అనుమానిస్తున్న వ్యక్తిని ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సంఘటన వెనుక కుట్ర కోణం తేల్చాసిన పోలీసులు సాయి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావును ప్రకాశం జిల్లా కంబంలో అదుపులోకి తీసుకున్న నరసరావుపేట పోలీసులు సికింద్రాబాద్ తరలించారు. హింసాఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. 15ఏళ్ల క్రితం ఖమ్మం నుంచి నరసరావుపేటకు వలస వచ్చిన సుబ్బారావు ఆర్మీలో పని చేసి వచ్చిన మీదట అకాడమీ నెలకొలి్ప యువతకు శిక్షణ ఇస్తున్నారు. ఈక్రమంలో ఖమ్మం, నరసరావుపేట, హైదరాబాద్ తదితర చోట్ల అకాడమీలు నిర్వహిస్తున్న క్రమంలో దేశ వ్యాప్తంగా ఎక్కడ ఆర్మీ ర్యాలీ జరిగిన తన విద్యార్థులనే పంపేవారని తెలుస్తోంది. ఈక్రమంలో ఆర్మీ శిక్షణకు వచ్చే యువతను చాకచక్యంగా నడిపించడంలో దిట్ట అయిన సుబ్బారావు వ్యూహం ప్రకారమే హింసాత్మక ఘటన చోటు చేసుకుందని సాయి అకాడమీకి చెందిన సుమారు 200 మందికి పైగా యువత ఇందులో పాల్గొన్నారని, వాట్సాప్ ద్వారా సమాచారం, సూచనలు షేర్ చేయబడ్డాయని, కేంద్ర ప్రభుత్వ అగ్నిపథ్‌ను వ్యతిరేకించే క్రమంలో విధ్వంసాలకు పాల్పడిన కుట్ర కోణంలో సుబ్బారావు పాత్రధారిగా అనుమానించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని సికింద్రాబాద్ తరలించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

# మోడీ రాజీనామా చేయాలంటున్న నెట్ జన్లు

న్యూఢిల్లీ, జూన్ 18, :అధికారంలో వున్నాం గదా అని తస్మదీయులకు వీలయినంత ఎక్కువ సేవ చేస్తే ఆనక సమస్యలు తలకు చుట్టుకుంటాయన్న సూత్రం ప్రధాని మోదీజీకి బొత్తిగా అర్థమయినట్టు లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు, బిజెపీ పార్టీకి ఎంతయినా గుజరాతీ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు వెన్నుదన్నుగా నిలిచారని ఆ ప్రేమతో వారికి ఎంత సాయం చేసిన తక్కువే అనుకున్నారు ప్రధాని మోదీజీ. ఇదుగో సరిగ్గా ఇక్కడే ప్రధాని తప్పులో కాలేసేసేరు! అదానీకి శ్రీలంక ప్రభుత్వం నుంచి పవర్ ప్రాజెక్టును ఇప్పించా రు. ఫలితంగా ప్రధానిని వెంటనే రాజీనామా చేయాలన్న డిమాండ్ తో నెటిజన్లు ట్విటర్‌ను హోరెత్తిస్తున్నారు. పొరుగు దేశం శ్రీలంక అసలే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి నానా ఇబ్బందుల్లో వుంది. భారత్ నుంచి సాయం పొందడానికి కూడా సిద్ధపడింది. ఈ పరిస్థితుల్లో పొరుగు దేశానికి మనస్ఫూర్తిగా, ఎలాంటి స్వార్థ చింతనా లేకుండా సాయం చేయాల్సింది పోయి, వారి నుంచే ఒక పెద్ద సాయం అడిగేసేరుమన ప్రధాని. అదే శ్రీలంక విండ్ పవర్ ప్రాజెక్టును తమ వీరాభిమాని అదానికి ఇవ్వాలని. శ్రీలంక ప్రభుత్వం అందుకు పూర్తిగా మనస్ఫూర్తిగా అయితే అంగీకరించలేదు. కానీ అంగీకరించేట్టు శ్రీలంక ప్రధాని అధ్యక్షుడు గొటబ య రాజపక్సే పై ఎంతో ఒత్తిడి చేశారన్నవార్తలు ఒక్కసారిగా గుప్పు మన్నాయి. ఇంతకంటే దేశానికి వేరే అవమానం అక్కర్లేదు. ప్రధాని అంత అవమానకర ఒప్పందానికి ఎందుకు అంగీకరించినట్టు. మోదీ శ్రీలంక అధ్యక్షుడిని ఒత్తిడి చేసి అంగీకరించేట్టు చేశారనే ఆరోపణలు వెల్లు వెత్తడంతో ప్రధానిని రాజీనా మా చేయాలన్న హ్యాష్‌ట్యాగ్ ట్విటర్‌లో ట్రెండ్ అవుతోంది. దేశమంతా వ్యక్తమవుతున్న ఆరోపణల నేప థ్యంలో తెలంగాణా రాష్ట్రసమితి కార్యకర్తలు, నాయకులతో పాటువేలాది మంది నెటిజన్లు మోదీ రాజీ నామా చేయాలని గట్టిగానే డిమాండ్ బాగా జోరందుకుంది. ట్విట్టర్ లో ప్రారంభం అయిన మోదీ మస్ట్ రిజైన్ హాష్ ట్యాగ్ ట్రెండింగ్ ఈ రోజు కూడా కొనసాగుతోంది. ఇప్పుడు ట్విట్లర్లో ఇదే ఫస్ట్ ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. టీఆర్‌ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు, అనేక మంది ఇతర నెటిజెన్లు ట్వీట్లు చేశారు. వీటికి భారీ స్పందన లభించింది. దేశ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు సైతం వీరికి తోడు కావడంతో ట్విట్టర్ లో మోదీ రాజీనామా అంశం అగ్రస్థానంలో కొనసాగుతోంది. దీంతో జాతీయ స్థాయిలో మోదీ రాజీనామా అంశం చర్చనీయాంశంగా మారింది.అదాని కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అదానీకి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని నెటిజన్లు అసహనం వ్యక్తంచేస్తున్నారు. భారత సంపద దోచి అదానీకి పంచడం సరికాదంటూ ట్విట్టర్లో పోస్టింగ్లు వెల్లువెత్తుతున్నాయి.

# పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా..?



65 ఏళ్ల అమ్మ మెట్లెక్కేటప్పుడు ఆయాసపడుతున్నా, 70 ఏళ్ల నాన్న కీళ్ల నొప్పులతో వాకింగ్ మానేసినా, 'పైబడే వయసులో ఇవన్నీ సహజమేలే!' అనుకుంటాం. మనమే కాదు, పెద్దవాళ్లైపోతున్న మన తల్లితండ్రులూ అలానే అనుకుని, సర్దుకుపోతూ ఉంటారు. అయితే పెద్దల పెరిగే వయసునూ, శారీరక ఇబ్బందులనూ కలిపి చూడడం కరెక్టేనా? పెద్దల అవసరాలను గమనిస్తూ, వాటికి తగిన పరిసరాలతో నాణ్యమైన జీవితాన్ని అందించవలసిన బాధ్యత మనది కాదా? అందుకు ఏం చేయాలి? ఎలా నడుచుకోవాలి?

చిన్న, మధ్య వయస్కులతో పోలిస్తే, పెద్దల్లో వ్యాధినిరోధకశక్తి తక్కువ. కాబట్టి ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు సోకినప్పుడు, వారిలో లక్షణాలు కనిపించవచ్చు, కనిపించకపోవచ్చు. కాబట్టి పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించడం మేలు. అందుకోసం ఏడాదికోసారి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయిస్తూ ఉండాలి.

ఆ పరీక్షలు ఏవంటే...మధుమేహం హైపర్‌టెన్షన్‌కొలెస్ట్రాల్‌గుండె (ఇ.సి.జి, 2డి ఎకొ)కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మూత్రపిండాలు, కాలేయంథైరాయిడ్‌క్యాల్షియంఎలక్ట్రొలైట్స్‌అల్ట్రాసౌండ్ స్కానింగ్ కుటుంబ చరిత్రలో కేన్సర్ ఉంటే, 65 ఏళ్ల నుంచే కేన్సర్ స్క్రీనింగ్ ఓ కన్నేసి, కనిపెట్టి...ఒళ్లునొప్పులు, నీరసం లాంటి సమస్యలు పెరిగే వయసులో సహజమేననే అభిప్రాయంలో పెద్దలుంటారు. దాంతో ఇబ్బంది కలుగుతున్నా, తమ అసౌకర్యాల గురించి కుటుంబసభ్యులతో పంచుకోరు. కాబట్టి మాటల సందర్భాల్లో పెద్దలను కొన్ని లక్షణాల గురించి ఆరా తీయాలి. పూర్వం చేయగలిగిన పనులు చేసుకోలేకపోతున్నారా? అనేదీ గమనించాలి. పెద్ద వయసుతో ముడిపడి ఉండే శారీరక అసౌకర్యాల గురించి కొన్ని ప్రశ్నలను అడగాలి.

అడగవలసినవి...మునుపటిలా మెట్లు ఎక్కగలుగుతున్నారా? ఆయాసం, కీళ్ల నొప్పులు లాంటి అసౌకర్యాలు ఉన్నాయా? మలబద్ధకం, నీళ్ల విరోచనాలు, మూత్ర విసర్జన సమస్యలు ఉన్నాయా?

గమనించవలసినవిబరువు తగ్గే ప్రయత్నం చేయకపోయినా, ఆరు నెలల వ్యవధిలో మొత్తం శరీర బరువులో 10శాతం తగ్గుదల కనిపిస్తోందా? ఎముకలు అరగడం మూలంగా ఎత్తు తగ్గుతున్నారా? చిన్న తాకిడికే ఎముకలు చిట్లుతున్నాయా? దైనందిన కార్యకలాపాల్లో ఇతరుల మీద ఆధారపడే తీవ్రత పెరిగిందా?

అసలు కారణం ఆరా...పెద్దల దైనందిన కార్యకలాపాల్లో తేడాలు చోటు చేసుకుంటే, వాటిని చూసీచూడనట్టు వదిలేయకూడదు. ఆ తేడాలకు కారణం కచ్చితంగా ఆరోగ్యానికీ, పెరిగే వయసుకూ ముడిపడి ఉండాలనే నియమం కూడా లేదు. ఉదాహరణకు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతుంటే అందుకు ఆయాసం కారణం కావచ్చు, కీళ్ల నొప్పులు కారణం కావచ్చు. మెట్లెక్కితే కింద పడిపోతానేమో అనే కారణం కూడా అయి ఉండవచ్చు. మెట్లెక్కేటప్పుడు కలిగే ఆయాసానికి కారణాలు ఊపిరితిత్తుల్లో లేదా గుండెలో ఉండవచ్చు. రక్తహీనత ఉన్నా ఆయాసం తలెత్తవచ్చు. కాబట్టి లక్షణాలకు మూల కారణాన్ని కనిపెట్టి చికిత్స అందించడం అవసరం. కొన్ని సందర్భాల్లో వేరొకరి మీద వీలైనంత తక్కువగా ఆధారపడుతూ దైనందిన జీవితాన్ని నాణ్యంగా గడపగలిగేలా పెద్దలకు కౌన్సెలింగ్ కూడా అవసరం పడవచ్చు. ఇలాంటి సందర్భాల్లో రీహ్యాబిలిటేషన్ తోడ్పడుతుంది.

ప్రకృతిసిద్ధ పోషకాలే ప్రధానంపెద్దలకిచ్చే ఆహారం పోషక ప్రధానంగా ఉండాలి. ధాన్యాలు (అన్నం, గోధుమలు, రాగులు మొదలైనవి) ఎక్కువగా ఇవ్వాలి. పాలిష్ పట్టిన పదార్థాలు, నిల్వ ఉండే పదార్థాలు ఇవ్వకూడదు. తాజాగా వండినవి తినిపించాలి. పెద్దల్లో పోషకాల శోషణ తక్కువ. కాబట్టి కొన్ని సప్లిమెంట్లు కూడా ఇవ్వవలసి ఉంటుంది. విటమిన్ డి, క్యాల్షియం తప్పనిసరి. ఐరన్, మల్టీ విటమిన్ టాబ్లెట్లు తప్పనిసరి కాకపోయినా, కొందరికి అవసరం ఉండవచ్చు. సరిపడా ద్రవాహారం తీసుకోవాలి. మైదాతో తయారైన బిస్కెట్లు, బేకరీలో తయారైన పదార్థాలు, నూనెలో ముంచి వేయించినవి, అదనంగా ఉప్పు కలిపిన చిప్స్, నిల్వ పచ్చళ్లు లాంటివి పెద్దలకు ఇవ్వకూడదు. వీటికి బదులుగా ఇంట్లో వండే పదార్థాలన్నీ మితంగా తినిపించవచ్చు. అయితే పెద్దల ఆరోగ్య పరిస్థితులకు తగ్గట్టు, వైద్యులు సూచించే ఆహార నియమాలను తప్పక పాటించాలి. హైపర్‌టెన్షన్ ఉంటే ఉప్పు తగ్గించాలే తప్ప మానేయకూడదు. పెరుగన్నం, మజ్జిగలో ఉప్పును కలుపుకోకూడదు. ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్లు ఇవ్వకూడదు. స్నాక్స్‌గా అన్ని రకాల పండ్లు తినిపించవచ్చు.

పెద్దల్లో మానసిక మార్పులు60 ఏళ్లకు చేరుకున్న పెద్దలు ఎదుర్కొనే 'లోటులు' ఎక్కువగా ఉంటాయి. మునుపటి ఉద్యోగం ఉండదు. స్నేహితులనూ కోల్పోతారు. కొందరు జీవిత భాగస్వామినీ కోల్పోతారు. చదువులు, ఉద్యోగాలపరంగా పిల్లలు దూరమైపోతారు. ఈ పరిస్థితులన్నీ పెద్దల మనసు మీద ప్రభావం చూపిస్తాయి. దాంతో పెద్దల్లో మానసిక కుంగుబాటు, ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకోవచ్చు. ఇలాంటి మార్పులు పెద్దల్లో చోటు చేసుకోకుండా ఉండాలంటే, కుటుంబసభ్యులు చేదోడువా దోడుగా ఉండాలి. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ కాలక్షేపం కలిగే పనుల్లో పెద్దలను నిమగ్నం చేయాలి. మనవళ్లు, మనవరాళ్లను స్కూల్లో దింపడం, చిన్నా చితకా బజారు పనులు చేయడం, గార్డెనింగ్ లాంటి పనులతో పెద్దలను ఎంగేజ్ చేయడం అవసరం.

గదికే పరిమితం చేయకూడదుసాధారణంగా పెద్దలు రోజులో ఎక్కువ సమయం వారి గదికే పరిమితమై, అవసరమైతేనే తప్ప కుటుంబసభ్యులతో కలవరు. ఇంట్లో ఇలాంటి వాతావరణం సరి కాదు. పెద్దలు వాళ్లు చేయగలిగే ఏ పనినైనా కుటుంబసభ్యులు ప్రోత్సహించి, వీలైనంతగా వాళ్లను చురుగ్గా ఉంచాలి. వాళ్లు చేయబోయే పనులకు అడ్డు చెప్పడం సరి కాదు. పిల్లలు ఎలా అర్థం చేసుకుంటారో, ఏమనుకుంటారో అనే అనుమానాలు, భయాలు కూడా పెద్దల్లో ఉంటాయి. దాంతో చాలా ఆలోచనలు, అభిప్రాయాలనూ మనసులోనే దాచేసుకుంటూ ఉంటారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే కుటుంబసభ్యులు పెద్దలతో ప్రేమగా మసలుకుంటూ, వాళ్లతో సమయాన్ని గడుపుతూ ఉండాలి.

పెద్దలకు శిక్షణఅత్యవసర పరిస్థితి తలెత్తితే, ఎవర్ని సంప్రతించాలో, ఎలా నడుచుకోవాలో పెద్దలకు శిక్షణ ఇవ్వడం అవసరం. అన్ని సమయాలూ ఒకేలా ఉండవు. కాబట్టి పిల్లలకు దూరంగా ఉండే పెద్దల విషయంలో, ఫోన్ చేసిన వెంటనే స్పందించే వ్యక్తులను వాళ్లకు అందుబాటులో ఉంచాలి. మొబైల్ ఫోన్, కంప్యూటర్ వాడడం నేర్పించాలి.

అది చాదస్తమేనా? పెద్దల్లో చాదస్తం ఎక్కువ అనుకుంటూ ఉంటాం. అయితే ఆ చాదస్తం లేదా చెప్పిందే పదే పదే చెప్పే వారి ధోరణి రీజనబుల్‌గా ఉంటే, అంతగా పట్టించుకోకూడదు. మొండితనం, చీకాకుపడడం, కోపం తెచ్చుకోవడం లాంటివి పైబడే వయసులో పెద్దల్లో కనిపించే అత్యంత సహజమైన లక్షణాలు. ఆ ధోరణిని కుటుంబసభ్యులు అలవాటు చేసుకోవాలి. అలా కాకుండా అసాధారణంగా, అసహజంగా ప్రవరిస్తుంటే వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి.

ఇంట్లో సౌకర్యాలు ఇలా...కాళ్లు జారకుండా యాంటీ స్లిప్పరీ ఫ్లోరింగ్, పట్టుకుని నడవడానికి గోడలకు గ్రాబర్స్ ఏర్పాటు చేయాలి. టాయ్‌లెట్ సీట్ పెద్దలకు సౌకర్యంగా ఉండేటంత ఎత్తులో ఏర్పాటు చేయాలి. బెడ్ వారికి సౌకర్యమైన ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. కాలు జారిపడే వీలుండే కార్పెట్లను ఇంట్లో లేకుండా చూసుకోవాలి. పెద్దలకు కంటిచూపు తగ్గుతుంది. కాబట్టి వాళ్లు తిరిగే చోట సరిపడా లైటింగ్ ఉండే ఏర్పాట్లు చేయాలి. స్విచ్ బోర్డులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పెద్దల గదిలో గాలీ, వెలుతురూ ధారళంగా ఉండేలా చూసుకోవాలి. మందులు, పుస్తకాలు లాంటి వాటి కోసం గదిలో ఏర్పాట్లు ఉండాలి. పెద్దల గదిలో గోడ గడియారం, క్యాలెండర్ ఉండాలి.

కాంప్రిహెన్సివ్ జేరియాట్రిక్ అసెస్‌మెంట్పెద్దల్లో ఆరోగ్య సమస్యలు తీవ్రమై, మంచానికే పరిమితమైపోయే పరిస్థితి రాకుండా ఉండాలంటే ఆరోగ్యపరమైన అసౌకర్యాలను గమనిస్తూ, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ ముందు వాళ్లను ఇబ్బంది పెట్టబోయే సమస్యలను గుర్తించాలి. అందుకు కాంప్రిహెన్సివ్ జేరియాట్రిక్ అసెస్‌మెంట్ తోడ్పడుతుంది. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక, పర్యావరణపరమైన అంశాలన్నిటి ఆధారంగా పెద్దల అవసరాలు, సమస్యలు, ఇబ్బందులను అంచనా వేసి, వాటికి తగిన చికిత్స ప్రణాళికను అనుసరించాలి.

## 40 శాతం నేరచరితులే

న్యూఢిల్లీ, జూన్ 18, :తమను గెలిపించిన ప్రజలకు సేవచేసుకుని ధన్యులం కావాలని దీక్షబూని మరీ అధికారంలోకి వచ్చా మని ప్రజాప్రతినిధులు ఘనంగా చెప్పుకోవడం వింటుంటాం. కానీ చిత్రంగా ఫలానా హత్య వెనుక, లేదా ఫలానా గూండాల దాడి వెనుక ఫలానా ఎమ్మెల్యే, ఫలానా మంత్రి వున్నారని విని తెగ ఆశ్చర్యపోవడమూ చాలా కాలం నుంచి వున్నది. ప్రజల సేవే పరమ ధర్మంగా ప్రచారం చేసి ఎన్నికల్లో గెలిచినవారిలో చాలా మందికి అసలు మానవత్వమే వుండదన్నది తెలియజేసిన సంఘటనలూ జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా చాలామంది నాయకులు, మంత్రలు నేర చరిత్ర కలిగినవారే అని మీడియా బయటపెట్టింది. పెద్దల సభకు విద్యావంతులు, సామాజిక సేవా రంగంలో నిస్వార్థంగా సేవ చేసిన వారిని పార్టీలు ఎంపిక చేసి మరీ పంపుతాయని అనుకుంటాం కానీ పార్టీలకు రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజాస్వామ్య విలువలు పట్టవడనానికి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన సభ్యుల్లో 40 శాతం ఎంపీలకు నేరచరిత్ర ఉందనీ, ఇందులో 12 శాతం ఎంపీలపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయనీ నేషనల్ ఎలక్షన్ వాచ్, అసోసియేషన్ ఫర్ ఎలక్ట్రిక్ రిఫార్మ్స్ (ఏడి ఆర్) తెలి పాయి. వీరిలో ఎక్కువ మంచి హత్య, మహిళలపై లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొ న్నాయి. అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా దాఖలు చేసిన అఫిడెవిట్లే వారి నేరచరిత్రను వెల్లడిం చడం గమనార్హం. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన 57 మంది సభ్యుల్లో ఏకంగా 23 మంది (దాదాపు 40 శాతం) పై క్రిమినల్ కేసులు వున్నట్లు ఏడిఆర్ తెలిపింది. అలాగే 12 మందిపై (21 శాతం) హత్య, హత్యాయత్నం, దొంగతనం, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన నేర కేసులున్నట్లు కూడా ఏడిఆర్ వెల్లడించింది. పార్టీలవారీగా ఇచ్చిన నివేదక ప్రకారం బిజెపీ నుంచి ఎన్నికైన 22 మంది రాజ్యసభ సభ్యుల్లో 9 మందికి, 9 మంది కాంగ్రెస్ ఎంపీల్లో నలుగురికి, టిఆర్ ఎస్,ఆర్జేడీకి చెందిన ఇద్దరేసి ఎంపీలు, వైసీపీ, డీ ఎంకే, ఏఐడిఎంకే, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), ఎస్‌హెచ్‌ఎస్, ఇండిపెండెంట్ నుంచి ఒక్కో ఎంపీకి నేర చరిత్ర ఉన్నట్లు ఏడీఆర్ వివరించింది. రాష్ట్రాల పరంగా చూస్తే.. ఉత్తరప్రదేశ్ నుంచి ఆరుగురు, మహారాష్ట్ర, బీహార్ నుంచి నలుగురు, తమిళ నాడు నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, హర్యానా నుంచి ఒక్కొక్కరు చొప్పున రాజ్యసభ ఎంపీలుగా ఎన్నికైనట్లు నివేదిక పేర్కొంది. ఈ నెలలో రాజ్యసభకు ఎన్ని కైన మొత్తం 57 మంది ఎంపీల స్వీయ ప్రమాణ పత్రాల విశ్లేషణ ఆధారంగా ఈ నివేదికను రూపొందించి నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ తెలిపాయి. ఈ నివేదికల్లో పేర్కొ న్న 57 మంది ఎంపీలలో 23 మంది ఎంపీలు తమపై క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించారని నివేదిక తెలిపింది. కొత్తగా ఎన్నికైన 57 మంది ఎంపీల చర, స్థిరాస్తులను విశ్లేషిస్తూ.. వారిలో 53 మంది (93 శాతం) మిలియనీర్లని తెలిపింది. మొదటి మూడు సంపన్న అభ్యర్థుల్లో టీఆర్ఎస్ ఎంపీ బండి పార్థ సారథి మొత్తం రు. 1,500 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో నిలిచారని నివేదిక పేర్కొంది. రెండవ స్థానంలో ఉత్తరప్రదేశ్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెస్ మాజీ నాయకుడు కపిల్ సిబల్ నిలిచారు. ఆయన మొత్తం ఆస్తు ల విలువ రు.608 కోట్లకు పై మాటే. ఇక.. పంజాబ్ నుండి కొత్తగా ఎన్నికైన ఆమ్ ఆద్మీ పార్టీ విక్రమ్ జిత్ సింగ్ సాహ్నీ రు. 498 కోట్ల ఆస్తితో మూడవ స్థానంలో నిలిచారు. 2022లో రాజ్యసభకు కొత్తగా ఎన్ని కైన ఎంపీల సగటు ఆస్తుల విలువ రు. 154.27 కోట్లు అని నివేదిక పేర్కొంది.

## కుప్వారాలో హెూరాహెూరీ ఎన్‌కౌంటర్.. ఇద్దరు లష్కరే ఉగ్రవాదుల కాల్చివేత



కుప్వారా: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఆదివారంనాడు జరిగిన హెూరాహెూరీ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. కుల్గాం జిల్లా డీహెచ్ పోర ప్రాంతంలో మరో ఆపరేషన్ జరుగుతున్నట్టు పోలీసులు తెలిపారు. నార్త్ కశ్మీర్‌లోని లోలబ్ ప్రాంతంలో గాలింపు చర్యల అనంతరం కుప్వారాలో జమ్మూకశ్మీర్ పోలీసులు, రాష్ట్రీయ రైఫిల్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో హతమైన ఒక టెర్రరిస్టును లష్కరేతో సంబంధం ఉన్న పాక్ ఉగ్రవాదిగా గుర్తించామని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ విజయ్ కుమార్ తెలిపారు. మరో ఇద్దరు, ముగ్గురు టెర్రరిస్టులు తమ ట్రాప్‌లో చిక్కుకున్నట్టు చెప్పారు. కాగా, కుల్గాంలోని దమ్హాల్ హంజి పోర ఏరియాలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని, ప్రస్తుతం హెూరాహెూరీ కాల్పులు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఎవరైనా మరణించారా అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

## పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కండువాను ఆవిష్కరించిన బిసి కమీషన్ మాజీ ఛైర్మన్ బిఎస్.రాములు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజనులకు రాజ్యాధికారవే లక్ష్యంగా బహుజనులను ఐక్యం చేస్తూ బహుజనుల సమస్యలపై పోరాటం చేస్తున్న పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కండువా ఆవిష్కరించారు బిసి కమీషన్ మాజీ ఛైర్మన్ బి ఎస్ రాములు. హైదరాబాద్ లోని పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్)కేంద్ర కార్యాల





యంలో జరిగిన కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో బి ఎస్ రాములు కండువా ను ఆవిష్కరించి పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, ఐఆర్ఎస్, వీఆర్ఎస్ పార్స్ సభ్యులకు కండువాలు కప్పి సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండువా సామాజిక ఉద్యమాలలో ,రాజకీయాలలో చాలా ప్రధాన మైనదని ,జెండా , కండువా , గుర్తు ఒక సంస్థ గుర్తింపుకు చిహ్నాలని అన్నారు . ఈ కండువా ఆవిష్కరణ పార్స్ యొక్క బహు దూరపు ప్రయాణంలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు . రెండు తెలుగు రాష్ట్రాలలో పూలె అంబేద్కర్ ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరి మెడలో ఈ కండువా ఉండాలన్నారు . బిసి ని ముఖ్యమంత్రి గా చేయాలన్న తలంపుతో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలన్న పార్స్ ఆశయం ఎంతో గొప్పదన్నారు . ఇకనుండి ప్రతీ బహుజనుడు ఈ కండువాను బాధ్యతగా ధరించాలన్నారు .

**అంబేద్కర్ (మాస్టర్‌కీ) టివి ఛానల్ డైరెక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ**


శత గ్రంథ రచయిత,గౌరవ ప్రదంగా తన బాధ్యతలు నిర్వర్తించిన బిసి కమీషన్ మాజీ ఛైర్మన్ బి ఎస్ రాములు చేతుల మీదుగా కండువా ఆవిష్కరణ జరగడం హర్షణీయం అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బిసిలు ముఖ్యమంత్రులు అయ్యేలా పార్స్ కృషి చేస్తుందన్నారు .

**కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ..**

కండువాతో కమిట్ మెంట్ వస్తుందని , పార్టీ బలంగా ఉంటుందని , పార్టీ బలపడితే బహుజన రాజ్యాధికారం సాధిస్తామని తద్వారా బిసిని ముఖ్యమంత్రిగా చూడొచ్చన్నారు . అందుకే కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ కండువా ఆవిష్కరణ జరిగిందన్నారు . ముమ్ముందు రెండు తెలుగు రాష్ట్రాలలో బహుజనులందరు ఇంతే గొప్ప కమిట్ మెంట్‌తో రాజ్యాధికారం సాధించాలన్నారు . ఈ కండువాతోనే ప్రతీ ఒక్కరు రానున్న ఎన్నికల వరకు ప్రచారాన్ని నిర్వహించాలన్నారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాస్టర్ కీ ఛానల్ (అంబేద్కర్ టివి )డైరెక్టర్ లు నేరెళ్ల కోటేశ్వర రావు, కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ రవి ప్రసాద్ లతో పాటు పలువురు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు , బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభాస్ సినిమా కోసం సరికొత్త ప్రచారం!



ప్రభాస్ హీరోగా ఇటీవల 'రాధే శ్యామ్' సినిమా వచ్చింది. మార్చి 11వ తేదీన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. యూవీ క్రియేషన్స్ – టి సిరీస్ వారు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకి రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించాడు. పూజ హెగ్డే కథానాయికగా అలరించిన ఈ సినిమా జాతకాల చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమాలో హీరోకి జ్యోతిష్కుడుగా ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రతిష్ఠలు ఉంటాయి. సినిమా ఆరంభంలోనే ఇందిరాగాంధీ చేయిచూస్తాడు. ఈ సినిమాలో హీరో చెప్పిన జాతకం ఎక్కడా తప్పదు .. ఒక్క క్లైమాక్స్ లో తప్ప. అక్కడ మన జీవితం మన చేతి రేఖల్లో కాదు .. మన చేతల్లో ఉంటుందని దర్శకుడు చెబుతాడు. హీరోను జాతకాలు చెప్పేవాడిగా చూపించి చివరి వరకూ జాతకాలపై నమ్మకం కలిగిస్తూ వచ్చిన దర్శకుడు చివర్లో ఇలా తేల్చడంతో ఆడియన్స్ అయోమయానికి లోనయ్యారు. ఇక్కడ క్లారిటీ లోపించడమే సినిమా దెబ్బతినడానికి ప్రధానమైన కారణమైందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాంటి ఈ సినిమాను ఆ తరువాత ఓటీటీలో వదిలారు. అయితే అక్కడ కూడా అంతంత మాత్రం ఫలితాన్నే రాబట్టింది. ఇక ఇప్పుడు ఈ సినిమా ప్రసార హక్కులను జీ తెలుగువారు దక్కించుకున్నారు. ఈ నెల 26వ తేదీన ఈ సినిమా జీ తెలుగులో ప్రసారం కానుంది. దాంతో ఛానల్ వారు కొత్త ప్రచారానికి తెర తీశారు. 'భీమవరం'లో రాధేశ్యామ్ థీమ్ పార్క్ ను ఏర్పాటు చేశారు. సినిమాలోని ముఖ్యమైన ఘట్టాలతో కూడిన దృశ్యాలతో ఈ థీమ్ పార్క్ ను సెట్ చేశారు. ఈ నెల 26వ తేదీన ఈ సినిమా ప్రసారం కానుందనే విషయాన్ని జనంలోకి తీసుకుని వెళ్లడానికి ఒక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. 'రాధేశ్యామ్' భారీ బడ్జెట్ తో నిర్మితమైన సినిమా. బలమైన కథాకథనాలు లేకపోవడం .. పాటల్లో పస లేకపోవడం వలన ఆ సినిమా దెబ్బతింది. ఓటీటీలో కూడా ఈ సినిమా అందుబాటులో ఉంది. ఇక ఓటీటీ సౌకర్యం అందుబాటులో లేనివారు టీవీలో చూసే అవకాశం ఉంది. టీవీలో చూడవలసి వచ్చేసరికి ఫ్లాపు .. హిట్ అనే విషయాలను ఆడియన్స్ ఎక్కువగా పట్టించుకోరు. ఇక ఫలానా ఛానల్ లో ఫలానా రోజున రానుందనే విషయం గుర్తుండాలంటే ఇలాంటి ప్రచారాలు తప్పనిసరి. మరి ఛానల్ రేటింగును ఈ సినిమా ఎంతవరకూ పెంచుతుందనేది చూడాలి.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న ఆకాష్ పూరి "చోర్ బజార్".!




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆకాష్ పూరి హీరోగా గేహ్నా సిప్పి హీరోయిన్ గా "జార్జ్ రెడ్డి" దర్శకుడు జీవన్ రెడ్డి తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ "చోర్ బజార్". వినూత్న కాన్సెప్ట్ తో తెరకెక్కించిన ఈ చిత్రం రీసెంట్ గా ట్రైలర్ తో వచ్చి కూడా ఆకట్టుకుంది. మరి వచ్చే వారం రిలీజ్ కి సిద్ధంగా ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ లేటెస్ట్ గా అధికారిక ప్రకటన మరొకటి ఇచ్చారు. ఈ చిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకున్నట్టుగా తెలిపారు. మరి ఈ చిత్రానికి యూ / ఏ సర్టిఫికెట్ ని సెన్సార్ యూనిట్ వారు అందించారు. దీనితో ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అయ్యిపోయింది. ఇక ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించగా ఐ వి ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే ఈ జూన్ 24న ఈ చిత్రాన్ని ప్రముఖ బ్యానర్ యూవీ క్రియేషన్స్ వారు రిలీజ్ చేస్తున్నారు.

## మేం నీతోనే ఉన్నాం.. సాయిపల్లవికి అండగా నిలిచిన ప్రకాష్ రాజ్




'విరాటపర్వం' మూవీ ప్రమోషన్ లో భాగంగా స్సాయిపల్లవి చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. ది కశ్మీర్ ఫైల్స్ కశ్మీర్ పండిట్ల హత్యలకు గో హత్యలకు లింక్ చేస్తూ నటి సాయి పల్లవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. సాయిపల్లవి చేసిన కామెంట్స్ పై హిందూ సంఘాలు భజరంగ్ దల్ నేతలు ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు. ఆమె బహిరంగ క్షమాపణలు చెప్పాలని.. లేక పోతే ఆమె నటించిన సినిమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా పెట్టారు. తాజాగా సాయి పల్లవికి నటుడు ప్రకాష్ రాజ్ నిలిచారు. హ్యూమానిటీ అన్నింటికంటే ముందు అని.. సాయిపల్లవి మేము నీతోనే ఉన్నామంటూ ఆయన మద్దతు ఇచ్చారు. సాయి పల్లవి ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ ప్రకాష్ రాజ్ పోస్ట్ పెట్టారు. అయితే నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ప్రకాష్ రాజ్ అండగా నిలవడం మంచిదేనని అంటుండగా.. మరి కొందరు నెగెటివ్ కామెంట్స్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు ఈ వివాదంపై సాయిపల్లవి కూడా క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను మాట్లాడిన చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారని క్షమాపణలు చెప్పింది. తనను రైటా? లెఫ్టా? అని అడిగితే తాను ఏది కాదు న్యూట్రల్ అని చెప్పానని తెలిపింది. హింస అనేది ఏ రూపంలో ఉన్నా కూడా తప్పే.. మతాల పేరిట చేసే హింస మహాపాపం అని చెప్పాలని అనుకున్నానని పేర్కొంది. ఇదే తన వ్యాఖ్యల వెనుక ఉద్దేశం అని.. కానీ కొందరు మూకదాడిని సమర్థిస్తున్నారని చెప్పింది. ఒక డాక్టర్ గా తనకు ఓ ప్రాణం విలువ తెలుసు అని.. అందరి ప్రాణాలు ఒక్కటేనంటూ ఈ ముద్దుగుమ్మ చెప్పుకొచ్చింది.

## సల్మాన్ తర్వాత మాఫియా లిస్ట్ లో కరణ్?



బాలీవుడ్ ని మాఫియాతో ముడిపెట్టకుండా చూడలేం. ముంబై పరిశ్రమకు దావూద్ తో పాటు చోటా షకీల్ అండ్ గ్యాంగ్స్ ఏనాడో టార్గెట్ చేశాయి. ఇండస్ట్రీ ప్రముఖులతో సత్సంబంధాలను మాఫియా కొనసాగించింది. అయితే దీనికి భిన్నంగా పంజాబీ డాన్ లు ఏకంగా కండల హీరో సల్మాన్ ఖాన్ ని టార్గెట్ చేశారు. కృష్ణ జింకల వేట సల్మాన్ ని ఇప్పటికీ వదిలి పెట్టడం లేదు. అతడు కోర్టుకు వెళ్లిన ప్రతిసారీ లారెన్స్ బిష్ణోయ్ అనే డాన్ నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్నాడు. ఇటీవల లారెన్స్ ముఠా బెదిరింపులతో సల్మాన్ కుటుంబానికి పోలీస్ కాపలా పెరిగింది. ఇది కేవలం సల్మాన్ వరకే పరిమితం కాలేదు. ఇప్పుడు ఇదే ముఠా లిస్ట్ లో ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ పేరు చేరింది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు సిద్దేష్ కాంబ్లే అలియాస్ మహాకల్ బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ని దోపిడీ చేసేందుకు ప్లాన్ చేశారని పోలీసులు చెబుతున్నారు. ఈ గ్యాంగ్ లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తుల జాబితాలో కరణ్ కూడా ఉన్నారని పరిశోధకులకు తెలిపినట్లు పోలీసు అధికారి ఒకరు వెల్లడించారని జాతీయ మీడియా తెలిపింది. అయితే ఈ వాదనలు ఇంకా అధికారికంగా ధృవీకరించలేమని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు అన్నారని చెబుతున్నారు. కాంబ్లే పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో అనుమానిత షూటర్ సంతోష్ జాదవ్ కు సన్నిహితుడు. హత్యలకు కుట్ర ఎలా పన్నాలో బాగా తెలిసిన వాడని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గతంలో జిల్లాలో నమోదైన కేసులో కాంబ్లే పూణె రూరల్ పోలీసుల కస్టడీలో ఉండగా.. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్... పంజాబ్ పోలీసులు .. ముంబై క్రైమ్ బ్రాంచ్ బృందాలు మూసేవాలా హత్య పైనా.. బాలీవుడ్ నటుడు సల్మాన్ కు వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధించి అతనిని ప్రశ్నించాయి. ఖాన్ – అతని తండ్రి సలీం ఖాన్ కి బెదిరింపుల అనంతరం... ఈ నెల ప్రారంభంలో వాంగ్మూలాల్లో మూసేవాలా హత్య కుట్ర గురించి కాంబ్లే చాలా సమాచారాన్ని వెల్లడించాడు. సంతోష్ జాదవ్ .. నాగనాథ్ సూర్యవంశీ లు హత్య కుట్రలో పాల్గొన్నట్లు పేర్కొన్నాడు. అతను బిష్ణోయ్ గ్యాంగ్ భవిష్యత్ ప్రణాళికల గురించి కీలక సమాచారాన్ని అందించాడు. ఇందులో మూసేవాలా హత్య వెనుక కీలక ఆధారాలను కనుగొన్నట్టు పోలీస్ అధికారి తెలిపారు. కరణ్ జోహార్ ను బెదిరించి రూ.5 కోట్లు దోపిడీ చేయాలని ముఠా ప్లాన్ చేసిందని తెలిపారు. కాంబ్లే వెల్లడించిన వివరాల ప్రకారం.. కెనడాకు చెందిన గ్యాంగ్ స్టర్ గోల్డీ బ్రార్ సోదరుడు విక్రమ్ బ్రార్ ఈ ప్లాన్ ల గురించి ఇన్ స్టాగ్రామ్ .. సిగ్నల్ యాప్ లలో అతనితో చర్చించారు. కరణ్ తో పాటు.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో పాల్గొన్న ఒక మహిళ.. సిక్కు కమ్యూనిటీ పవిత్ర గ్రంథాన్ని అపవిత్రం చేసిన వైద్యుడు కూడా టార్గెట్ జాబితాలో ఉన్నారని అధికారి తెలిపారు. దర్యాప్తు సంస్థలు కాంబ్లే వాదనలను ఇప్పటికీ ధృవీకరిస్తున్నాయని ఆయన తెలిపారని జాతీయ మీడియాలు కథనాల్ని వెలువరించడం సంచలనమైంది.

## ఇది మీరిచ్చిన సక్సెస్ నాన్నా: మహేశ్ బాబు



కృష్ణ అంటే మహేశ్ బాబుకి ఎంత ప్రేమనో .. ఎంత ప్రాణమో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ఆయా సందర్భాల్లో తండ్రి గురించిన ప్రస్తావనను మహేశ్ బాబు తీసుకుని వస్తూనే ఉంటాడు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ తమ కోసం ఆయన ఎలా సమయాన్ని కేటాయించేవారనేది చెబుతూనే ఉంటాడు. తన చిన్నప్పుడు తనని షూటింగులకు తీసుకుని వెళ్లింది .. ఒక హీరో కొడుకుగా అక్కడ తన జరిగిన మర్యాదలను గుర్తుచేసుకుంటూనే ఉంటాడు. ఇక తన సినిమాల విషయంలో తన తండ్రి అభిప్రాయం నిజమవుతూ ఉంటుందని గర్వంగా చెబుతుంటాడు. ఇక కృష్ణ కూడా మహేశ్ బాబు కెరియర్ పట్ల పూర్తి సంతృప్తికరంగా ఉన్నారు. తన ఆరోగ్యం విషయంలో మహేశ్ బాబు శ్రద్ధ తీసుకుంటూ సరైన కథలను ఎంచుకుంటూ వెళుతుండటం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. అలా తండ్రీకొడుకుల అనుబంధానికి ఇద్దరూ కూడా నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటారు .. అసలైన నిర్వచనంలా అనిపిస్తూ ఉంటారు. ఈ రోజున 'ఫాదర్స్ డే' కావడంతో తన తండ్రిపై తనకి గల ప్రేమానురాగాలను మహేశ్ బాబు మరోసారి చాటుకున్నాడు. "ఒక తండ్రి ఎలా ఉండాలనేదానికి మీరు ఉదాహరణగా నిలిచారు. ఈ రోజున నేను ఈ స్థాయికి రావడమనేది మీరు లేకుండా ఎలా సాధ్యమవుతుంది?'' అంటూ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో ఉన్న మహేశ్ బాబు ఫాదర్స్ డే రోజున తన తండ్రి పట్ల తనకిగల ప్రేమాభిమానాలను వ్యక్తం చేశాడు. ఆయన కారణంగానే తాను ఈ రోజున ఈ స్థాయికి వచ్చానంటూ ఒక తండ్రి గర్వపడేలా రాసుకొచ్చాడు. తండ్రిని ఎంతగా ప్రేమించాలనే విషయాన్ని తన కుమారుడైన గౌతమ్ కి అర్థమయ్యేలా .. తానే స్ఫూర్తిగా నిలిచేలా చేశాడు. ఇక ఇటీవలే 'సర్కారువారి పాట' సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చిన మహేశ్ బాబు ఆ తరువాత సినిమాను త్రివిక్రమ్ తో చేయనున్నాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. త్రివిక్రమ్ తో మహేశ్ చేస్తున్న మూడో సినిమా ఇది. విభిన్నమైన కథాకథనాలతో ఈ సినిమా రూపొందనున్నట్టు తెలుస్తోంది. వచ్చేనెలలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని చెబుతున్నారు.

## అరుదైన ఫీట్..సౌత్ నుంచి వరుస ఇండస్ట్రీ హిట్స్ పర్వం.!



మామూలుగా పలు భారీ సినిమాలు వస్తున్నాయి అంటే వాటి ఫలితాన్ని ఆధారంగా హిట్ స్టేటస్ నుంచి బ్లాక్ బస్టర్ ఇండస్ట్రీ హిట్ వరకు అనౌన్స్ చేయడం జరుగుతుంది. మరి అలా ఈ ఒక్క ఏడాదిలోనే మన సౌత్ ఇండియన్ సినిమా దగ్గర భారీ సినిమాలు రికార్డు వసూళ్లను కొల్లగొట్టి పాన్ ఇండియా లెవెల్లో సెన్సేషన్ ని రేపగా తెలుగు, తమిళ్ మరియు కన్నడ భాషల్లో వరుసగా గడిచిన మూడు నెలల్లో మూడు ఇండస్ట్రీ హిట్స్ నమోదు అవ్వడం ఆసక్తిగా మారింది. మొదటగా మార్చ్ లో రిలీజ్ అయ్యిన మోస్ట్ అవైటెడ్ భారీ చిత్రం "రౌద్రం రణం రుధిరం" రిలీజ్ అయ్యి మన తెలుగు స్టేట్స్ లో నెవర్ బిఫోర్ మార్జిన్ తో రికార్డు వసూళ్లు కొల్లగొట్టి ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక దీని తర్వాత పాన్ ఇండియా లెవెల్లో అంతే అంచనాలుతో వచ్చి ఈ సినిమాతో సమాన వసూళ్లను అందుకున్న కన్నడ చిత్రం "కేజీయఫ్ చాప్టర్ 2" కూడా సెన్సేషనల్ హిట్ అయ్యి కన్నడలో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఫైనల్ గా లేటెస్ట్ గా వచ్చిన చిత్రం "విక్రమ్" తమిళ నాట ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ గా అవతరించింది. అక్కడ ఇప్పటి వరకు ఇండస్ట్రీ హిట్ గా ఉన్న బాహుబలి 2 ని కమల్ మరియు లోకేష్ కనగ్ రాజ్ ల కాంబో బ్రేక్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. దీనితో వరుసగా ఇంత తక్కువ గ్యాప్ లో ఒక్కో సౌత్ ఇండస్ట్రీలో ఒక్కో ఇండస్ట్రీ హిట్ నమోదు అవ్వడం ఒక అరుదైన ఫీట్ అని చెప్పాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com